

ఈ ఫేక్ పోస్టుల
మూలలను శోధించాలి

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



కల్వకుంట్ల కుటుంబం
తెలంగాణను నాశనం చేసింది

సంపుటి : 03 సంచిక : 253 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 26-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ప్రజల ప్రాణాలను
# ప్రమాదంలో పడేసినట్లే

**ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం.**

108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం.

విడదల రజని మండిపడ్డారు.

ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌ల బాధ్యత అప్పగిస్తారా? అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు.



108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఎలాంటి అనుభవం లేని మిగతా 2లో

మా మిత్రులుగా ఉండి, మాతో భోజనాలు చేసి...

## బీజేపీకి సహకరించారు



రాజ్యసభ ఎన్నికల్లో మూడు సీట్లు గెలిచామన్న ఒమర్ అబ్దుల్లా

కొందరి దగా వల్లే ఒక సీటు బీజేపీకి వెళ్లిందని విమర్శ

తమకు మద్దతిచ్చిన కాంగ్రెస్, స్వతంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం

జమ్మూకశ్మీర్‌లో ఇటీవలే జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంతృప్తి, అసంతృప్తి రెండూ వ్యక్తం చేశారు. నాలుగు స్థానాల్లో మూడింటిని మిగతా 2లో

# త్వరలోనే ఫ్రీహోల్డ్‌కు స్వేచ్ఛ

**నిషేధం నుంచి భూములకు విముక్తి**

వచ్చే సమావేశంలో అధికారిక నిర్ణయం

భూ కేటాయింపు విధానంలో కీలక మార్పులు

ఇకపై ఇచ్చేది లీజు ప్రాతిపదికనే

వక్ఫ్ అధికారులపై మంత్రుల ఆగ్రహం

భూములు అమ్మాలన్న ప్రతిపాదన తిరస్కరణ



అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్‌పై ఉన్న నిషేధం త్వరలో తొలగిపోనుంది. ఈ మేరకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం వెలువరించనుంది. అతి త్వరలో రాష్ట్ర ప్రజలకు తీపి కబురు చెబుతామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆయన నేతృత్వంలో ఉపసంఘం సమావేశమైంది. మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, మిగతా 2లో

## కెనడా చీటింగ్ చేసింది..వాణిజ్య చర్చలన్నీ ఆపేస్తున్నా

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు



కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం మిగతా 2లో

## భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం..

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఆదర్శమని మరియా మచాడో వ్యాఖ్య

స్వేచ్ఛాయుత వెనిజులాలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వాలని ఉందని వెల్లడి



ఈ ఏడాది (2025) నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడో భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మిగతా 2లో

## కరీబియన్ జలాల్లో అమెరికా మళ్లీ దాడి

ఆరుగురు మృతి.. వెనిజులా డ్రగ్స్ ముఠా సభ్యులన్న హెగ్సెత్

కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు.



వాషింగ్టన్: కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు. మిగతా 2లో

## వారి విమర్శలను గట్టిగా తిప్పికొడదాం



- ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా ఈ భేటీ జరిగింది.
- నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు.
- మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమిష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు.

ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా ఈ భేటీ జరిగింది. నియోజకవర్గాల మిగతా 2లో

## గల్ఫ్ ప్రవాసాంధ్రులు చూపిన అభిమానాన్ని
# ఎప్పటికీ మర్చిపోలేను

**ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పథకం.. దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం**

**విజయవంతంగా ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన**

**25 కీలక సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి**

**ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన యూఏఈ మంత్రులు, పారిశ్రామికవేత్తలు**

**అమరావతిలో పెట్టుబడులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన యూఏఈ ప్రభుత్వం**

త్వరలో ఏపీకి ప్రత్యేక బృందాన్ని పంపుతామని విదేశీ వాణిజ్య మంత్రి హామీ

ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధనం, ఆరోగ్యం వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం

డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్ రంగాల్లో భాగస్వామ్యానికి దుబాయ్ సుముఖత

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటనను పూర్తి చేసుకుని ఆయన హైదరాబాద్ చేరుకున్నారు.

శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఆయనకు పార్టీ నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఈ పర్యటనలో భాగంగా యూఏఈ మంత్రులు, ప్రముఖ వ్యాపారవేత్తలతో కలిపి మొత్తం 25 కీలక సమావేశాల్లో చంద్రబాబు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరులు, నూతన ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సీఎం వారికి వివరించారు.




ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటనను పూర్తి చేసుకుని ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద మిగతా 2లో

## పరిహారం అంతా పచ్చి అబద్ధం



- రైతన్నల రెక్కల కష్టం వర్షార్పణమైందని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.
- ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పంటలకు భారీ నష్టం వాటిల్లింది.
- అకాల వర్షాలకు 1.50లక్షల ఎకరాల్లో పంట నష్టం జరగడం తీవ్ర ఆందోళనకరన్నారు. మిగతా 2లో

## పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా పార్టీ మారలేదు



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతో దిగజారి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.
- పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా తాను పార్టీ మారలేదని చెప్పారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతో దిగజారి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీకి
# గట్టిగా బుద్ధిచెప్పాలె..

**జాబుల్లేవ్.. జేబులకే!**

**నిరుద్యోగులు దండుకట్టి కాంగ్రెస్‌ను ఓడించాలె**

**రేవంత్, రాహుల్‌గాంధీల కండ్లు తెరిపించాలె**

ఉద్యోగాలివ్వకుండా మద్యానికి నోటిఫికేషనా?

నిరుద్యోగ బాకీకార్డు ఆవిష్కరణలో హరీశ్‌రావు

యువతను నిలువునా ముంచిన కాంగ్రెస్.. నిరుద్యోగులను గాలికొదిలేసి మూటల కోసం సీఎం, మంత్రుల కొట్లాట: హరీశ్

విద్యాబుద్ధుల్లేని, క్రిమినల్ కేసులున్న సీఎంలలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం దౌర్భాగ్యం.

సీఎంగా, విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా ఫెయిల్ అయిన రేవంత్ కలెక్షన్ల మంత్రిగా మాఫస్ట్ ర్యాంకులో పాసైండు.అధికార కాంగ్రెస్ నేతలు జాబులు నింపుడు వదిలి జేబులు నింపుకొనే పనిలో మునిగి తేలుతున్నారని, పనుల్లో కమీషన్లు, ఫ్యాక్టరీల్లో వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు దెప్పిపొడిచారు.

బోగస్ హామీలతో మోసం చేసిన రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించాల్సిన సమయం ఆసన్నమైందని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

'చేతిలో ఉన్న అవకాశాన్ని వినియోగించుకొని చెయ్యి పార్టీకి షాక్ ఇవ్వాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సుయాత్ర చేసిన నిరుద్యోగులు.. ఇప్పుడు ఓడించి సురుకుపెటాలె' అని పిలుపునిచ్చారు. లేకుంటే వచ్చే మూడేండ్లు మోసపోవడం తప్ప చేసేదేం ఉండదనన విషయాన్ని విస్మరించవద్దని సూచించారు.



విద్యాబుద్ధుల్లేని, క్రిమినల్ కేసులున్న సీఎంలలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం దౌర్భాగ్యం. సీఎంగా, విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా ఫెయిల్ అయిన రేవంత్ కలెక్షన్ల మంత్రిగా మాఫస్ట్ ర్యాంకులో పాసైండు. మిగతా 2లో

## 'అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం కేసీఆర్ కుటుంబ నైజం'



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్‌తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు.
- బోరబండలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని సీతక్క ప్రసంగించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్‌తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు. మిగతా 2లో

## కెనడా చీటింగ్ చేసింది..వాణిజ్య చర్చలన్నీ ఆపేస్తున్నా

చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఇటీవల ఒంటారియో ప్రభుత్వం ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ విడుదల చేసింది. దీనిలో సుంకాలపై యూఎస్ మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ చేసిన వ్యాఖ్యలను చూపించారు. ఆయన అధికారంలో ఉండగా జరిపిన ఒక రేడియో కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'విదేశీ దిగుమతులపై సుంకాలు వేయడమనేది దేశభక్తితో తీసుకునే నిర్ణయంలా ఉంటుంది. కానీ అది కేవలం స్వల్పకాలమే ఉపయోగపడుతుంది. దీర్ఘకాలంలో ఈ సుంకాలు ప్రతి అమెరికన్ పనివాడిపై, వినియోగదాడిపై భారంగా మారతాయి' అని రీగన్ అన్నారు.ఈ వ్యాఖ్యలను తమ యాడ్‌లో ఒంటారియో ప్రభుత్వం ఉపయోగించుకుంది. దీనిపై మండిపడిన ట్రంప్.. 'కెనడా చీటింగ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. రొనాల్డ్ రీగన్‌కు సుంకాలంటే ఇష్టం లేదంటూ తప్పుడు యాడ్ వేశారు. దేశం కోసం, దేశభద్రత కోసం వేసే సుంకాలను ఆయన ఎప్పుడూ ప్రోత్సహించారు' అని ప్రకటించారు. అంతర్జాతీయంగా ట్రంప్ విధించిన సుంకాలపై నవంబరు 5న యూఎస్ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉంది.

## భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం..

భారత్ ఒక 'గొప్ప ప్రజాస్వామ్యం' అని, ప్రపంచంలోని అనేక దేశాలకు 'ఒక ఉదాహరణ' అని ఆమె కొనియాడారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడిన తర్వాత భారత్‌తో అన్ని రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, భారత్ తమకు గొప్ప మిత్రదేశం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాలని ఆశిస్తున్నానని, స్వేచ్ఛాయుత వెనిజులాలో ఆయనకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నానని తెలిపారు.గత 15 నెలలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె 'టైమ్స్ నౌ' వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఎన్నో దేశాలకు, తరాలకు ఆదర్శంగా నిలిచింది. ఇది చాలా గొప్ప విషయం.

## కరీబియన్ జలాల్లో అమెరికా మళ్లీ దాడి

వీరంతా వెనిజులా జైలు నుంచి నడుస్తున్న ట్రెన్ డె అరాగ్వా గ్యాంగ్‌కు చెందిన వారేనన్నారు. ఈ ప్రాంతంలోని నార్కో టెర్రరిస్ట్ డ్రగ్స్ రవాణాదారులను అల్‌ఖైదా ఉగ్రవాదులుగానే భావిస్తామన్నారు. వారిని వెంటాడి వేటాడి చంపుతామని హెగ్సెత్ హెచ్చరించారు. తాజా ఘటనతో సెప్టెంబర్ నుంచి ఆ ప్రాంతంలో అమెరికా చేపట్టిన దాడుల్లో చనిపోయిన వారి సంఖ్య 43కు చేరుకుంది. ఇలా ఉండగా, దక్షిణ అమెరికా ప్రాంతంలోకి విమాన వాహక నౌకను పంపిస్తున్నట్లు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు. అమెరికా సైనిక సూపర్‌సోనిక్ హెవీ బాంబర్లు రెండు వెనిజులా తీరం వెంబడి చక్కర్లు కొట్టాయి.

## వారి విమర్శలను గట్టిగా తిప్పికొడదాం

సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమిష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు.సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు.

## పరిహారం అంతా పచ్చి అబద్ధం

రైతన్నల రెక్కల కష్టం వర్షార్పణమైందని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రవ్యాప్ంగా పంటలకు భారీ నష్టం వాటిల్లింది.ఈ నేపథ్యంలో రైతు సమస్యలపై ఆమె స్పందించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలకు 1.50లక్షల ఎకరాల్లో పంట నష్టం జరగడం తీవ్ర ఆందోళనకరన్నారు. ఆరుగాలం పడ్డ శ్రమ కళ్లముందే నీళ్ల పాలైందని, పంట చేతికొచ్చే సమయంలో వానలు రైతన్న పొట్ట కొడుతుంటే, ఆపన్న హస్తం అందించాల్సిన కూటమి ప్రభుత్వం తమకేం పట్టనట్లు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. కూటమి పాలనలో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు."పంట పండినా, మునిగినా, ఎండినా కష్టమే అన్నట్లుంది రాష్ట్ర రైతాంగం తీరు. చంద్రబాబుకి మాత్రం ఐటీపై ఉన్న రైతులపై లేదు. అన్నదాతకు భరోసా అంతా బూటకమే.

### పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా పార్టీ మారలేదు

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె .కిషోర్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా తాను పార్టీ మారలేదని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి తనతో ఎప్పుడు ఫోటో దిగారో, ఎప్పుడు మాట్లాడారో తెలియదన్నారు. నవీన్ యాదవ్‌కు శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారని సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెడుతున్నారని అన్నారు. ఫాల్త్ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. తాను ఉద్యమ సమయం నుంచి కేసీఆర్‌తో ఉన్నామని చెప్పారు. తన తండ్రి తెలంగాణ ఉద్యమకారుడని.. తెలంగాణ కోసం ఉద్యోగాన్ని వదులుకుని వచ్చానని చెప్పారు.ఉద్యోగంలో ఉండి జైలుకి వెళ్ళానని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తన తమ్ముడిని 40 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఒకే పార్టీలో ఉండి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినట్లు చెప్పారు. తన జీవితం మొత్తం కేసీఆర్‌తోనే ఉంటానని చెప్పారు. గెలవడం చేతకాక క్యారెక్టర్ దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలు చేస్తున్న వారిపై తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.

### 'అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం కేసీఆర్ కుటుంబ నైజం'

బోరబండలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని సీతక్క ప్రసంగించారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అవుతుందని అన్నారు. మూడు పర్యాయాలు బీఆర్ఎస్‌ను గెలిపించారు.. కనీసం మంచినీళ్లు లేవు, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని విమర్శించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు.. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిస్తే జూబ్లీహిల్స్‌లో సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఒక అవకాశం నవీన్ యాదవ్‌కు ఇవ్వాలని కోరారు. మీరు నవీన్ యాదవ్‌ను ఆశీర్వదిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు మీ ఇంటికే వస్తాయని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని చెప్పారు. ఇండ్లు లేని నాలుగున్నర లక్షల మంది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.పేదలకు పక్కా ఇండ్లు కట్టి ఇస్తున్నాం.. రేషన్ కార్డులు ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. ఇలా అనేక హామీలు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. పేదలకు సంక్షేమం ఉండాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. కన్నీళ్లు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి.. అభివృద్ధి, ఇల్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి అని పిలుపునిచ్చారు.నవీన్ యాదవ్ మీద బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తప్పుడు కూతలు కూస్తున్నారని సీరియస్ అయ్యారు. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ ప్రచార రథం ఇస్తేనే కేసీఆర్ పార్టీ పెట్టారు.

## ఈ ఫేక్ పోస్టుల మూలాలను శోధించాలి

కూటమి పక్షాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారిపై డీజీపీకి పిర్యాదు చేశారు. అంభోజి వినయ్ కుమార్ పేరుతో ఫేస్‌బుక్‌లో కరుడుగట్టిన వైసీపీ సపోర్టర్ ఫేక్ పోస్టులను పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల అధికార కూటమిలో వైషమ్యాలు తీసుకురావడంతో పాటు కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తాను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఎన్నడూ చేయని కామెంట్లను చేసినట్టు.. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆరోపించారు. ఈ పోస్టులకు సంభందించి స్క్రీన్ షాట్‌లు, లింకులను కూడా తన ఫిర్యాదులో జత చేసినట్లు తెలిపారు. ఇలాంటి పోస్టులు పెట్టిన వారిపై భారతీయ న్యాయ సంహితలో ఉన్న సెక్షన్‌లను సైతం ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ అంశంపై తక్షణం విచారణకు ఆదేశించి ఈ ఫేక్ పోస్టుల మూలాలను శోదించాలని, భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు.

## కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నాశనం చేసింది

బీఆర్ఎస్ నేతలు చేసే చౌకబారు విమర్శలకు స్పందించాల్సిన అవసరం నాకు లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ రౌడీయిజం, భూ కబ్జాలు చేయలేదు... అవినీతికి పాల్పడలేదని అన్నారు. అభివృద్ధిలో నాతో పోటీ పడలేని వారే నాపై విమర్శలు చేస్తారని తెలిపారు. నా పనితీరుకు నియోజకవర్గానికి తెచ్చిన నిదులే సాక్ష్యం అని అన్నారు.రానున్న రోజులలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మొదటి 10నియోజకవర్గాలలో ఒకటిగా నిలబెడుతానని పేర్కొన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గత 15ఏళ్ళు చేతకాని దద్దమ్మల చేతిలో చాలా నష్టపోయిందని ఆరోపించారు. జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి సాధ్యమైనంత వరకు పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. పసలేని, పనికిరాని వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నాశనం చేసిందని, ముందు వాళ్ల కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. వాళ్ల విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు.

## గల్ఫ్ ప్రవాసాంధ్రులు చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేను

ఆయనకు పార్టీ నేతలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా యూఏఈ మంత్రులు, ప్రముఖ వ్యాపారవేత్తలతో కలిపి మొత్తం 25 కీలక సమావేశాల్లో చంద్రబాబు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరులు, నూతన ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో ముందుకు రావాలని కోరారు. ఇదే క్రమంలో నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సీఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనాల్సిందిగా పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.

మీ నమ్మకాన్ని మర్చిపోలేను: ప్రవాసాంధ్రులతో సీఎం

పర్యటనలో భాగంగా దుబాయ్‌లో గల్ఫ్ దేశాల ప్రవాసాంధ్రులతో నిర్వహించిన దయాస్పోరా సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "నేను 30 ఏళ్లుగా దుబాయ్ వస్తున్నా, కానీ ఈసారి తెలుగు ప్రజల్లో చూస్తున్న ఉత్సాహం ఎప్పుడూ చూడలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి గెలవాలని మీరు సొంత డబ్బులతో రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేశారు. మీరు మాపై చూపించిన నమ్మకాన్ని జీవితంలో మర్చిపోలేను" అని ఉద్ఘాటించారు.గతంలో తాను ప్రవాసాంధ్రులను గ్లోబల్ సిటిజెన్స్‌గా ఉండాలని కోరుకుంటే, ఇప్పుడు వారంతా గ్లోబల్ లీడర్స్‌గా ఎదుగుతుండటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గతంలో తన కృషితో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ వచ్చిందని, ఇప్పుడు అదే తరహాలో విశాఖపట్నానికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు మూడు రోజుల యూఏఈ పర్యటన విజయవంతంగా ముగిసింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సాగిన ఈ పర్యటనలో.. యూఏఈ ప్రభుత్వ మంత్రులు, ప్రముఖ వాణిజ్య సంస్థల అధిపతులతో జరిపిన వరుస సమావేశాలు ఫలవంతమయ్యాయి. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించి, రాష్ట్రంలో భాగస్వాములు కావాలని వారిని చంద్రబాబు ఆహ్వానించారు.పర్యటన చివరి రోజైన శుక్రవారం ముఖ్యమంత్రి.. యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో సమావేశమయ్యారు. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులతో పాటు ఇరుపక్షాల మధ్య వాణిజ్య బంధాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా పాలన, పౌరసేవలను మెరుగుపరిచేందుకు ఏపీకి సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య భాగస్వామ్యానికి ఇరు ప్రభుత్వాలు అంగీకారానికి వచ్చాయి. ఆహార భద్రత విషయంలో ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ ఆర్థిక మంత్రి ఆసక్తి చూపారు.

అమరావతిపై యూఏఈ ఆసక్తి

అనంతరం యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ జియోదితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, పెట్రో కెమికల్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో పెట్టుబడుల గురించి చర్చించారు. ముఖ్యంగా అమరావతిలో పెట్టుబడులు పెట్టే అంశంపై మంత్రి థానీ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపుతామని ఆయన హామీ ఇచ్చారు.

వివిధ రంగాల దిగ్గజాలతో సమావేశాలు

ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు పలు ప్రముఖ కంపెనీల అధిపతులతో సమావేశమయ్యారు. దుబాయ్ వర్చువల్ అసెట్స్ రెగ్యులేటరీ అథారిటీ ఎండీ దీపా రాజా కార్బన్‌తో భేటీ అయి డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్, బ్లాక్‌చైన్ వంటి రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు.

## జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీకి గట్టిగా బుద్ధిచెప్పాలె..

అధికార కాంగ్రెస్ నేతలు జాబులు నింపుడు వదిలి జేబులు నింపుకొనే పనిలో మునిగి తేలుతున్నారని, పనుల్లో కమీషన్లు, ఫ్యాక్టరీల్లో వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు దెప్పిపొడిచారు. బోగస్ హామీలతో మోసం చేసిన రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించాల్సిన సమయం ఆసన్నమైందని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. నేడు నిరుద్యోగులువిడుదల చేసిన 'కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డులు'.. రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకోవాలని నిలదీస్తున్నాయని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో కాంగ్రెస్ నిరుద్యోగ బాకీకార్డులను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, బీఆర్ఎస్ నేతలు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, నిరుద్యోగ జేఏసీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలిస్తామని, యువతకు రాజీవ్ యువవికాసం కింద రుణాలిస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్దెర హామీలను గద్దెనెక్కగానే గాలికొదిలేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు పెట్టి, ఫలితాలు ప్రకటిస్తే కాగితాలిచ్చిన ముఖ్యమంత్రి ఇది తన ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చానని నమ్మకముంటే, దమ్మూ ధైర్యముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ చౌరస్తాకో, చిక్కడపల్లి లైబ్రరీకో, దిల్‌సుఖ్‌నగర్‌కో రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ సవాల్ విసిరారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చిన ఘనత రేవంత్‌కే దక్కిందని ధ్వజమెత్తారు. రాజీవ్ యువవికాసం వికసించకముందే వాడి పోయిందని ఎద్దేవాచేశారు. జూన్ 2న ఐదు లక్షల మంది నిరుద్యోగులకు సాయం చేస్తామని చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయని నిప్పులు చెరిగారు. ఢిల్లీ నుంచి వచ్చి చేతులూపుకుంటూ హామీలిచ్చిన గాంధీలు పత్తాలేకుండాపోయారని దెప్పిపొడిచారు.

జాబ్ నోటిఫికేషన్ వదిలి మద్యం నోటిఫికేషన్

అధికారంలోకి రాగానే ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇస్తామనే హామీని విస్మరించిన కాంగ్రెస్, రెండు నెలల ముందుగానే మద్యం నోటిఫికేషన్ ఇచ్చిందని హరీశ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు జాబులు ఇచ్చుడు వదిలిపెట్టి జేబులు నింపుకొనే పనిలో మునిగి తేలుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ తీరును నిరసిస్తూ నామినేషన్లు వేసిన నిరుద్యోగులు ఓటుతో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. 'చేతిలో ఉన్న అవకాశాన్ని వినియోగించుకొని చెయ్యి పార్టీకి షాక్ ఇవ్వాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సుయాత్ర చేసిన నిరుద్యోగులు.. ఇప్పుడు ఓడించి సురుకుపెటాలె' అని పిలుపునిచ్చారు. లేకుంటే వచ్చే మూడేండ్లు మోసపోవడం తప్ప చేసేదేం ఉండదనన విషయాన్ని విస్మరించవద్దని సూచించారు.

నాడు ఉద్యోగాలిచ్చినం..నేడు అసెంబ్లీలో కొట్లాడినం..

కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు మేలు జరిగిందని హరీశ్ పునరుద్ఘాటించారు. రెండేండ్లు లోకల్ రిజర్వేషన్ కోసం, ఆ తర్వాత కరోనా కారణంగా మరో రెండేండ్లు ఉద్యోగాల భర్తీ ఆలస్యమైందని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధితో రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లి 95 శాతం లోకల్‌కోటా సాధించారని గుర్తుచేశారు. తదనంతర కాలంలో 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని, మరో 80 వేల ఖాళీలకు నోటిఫికేషన్లు జారీ చేశారని తెలిపారు. 15,400 ఎస్ఐ, కానిస్టేబుల్, 9 వేల గురుకుల టీచర్లు, 8 వేల గ్రూప్-4, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో 7 వేలు, 1300 జేఎల్, 6 వేలతో డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. టీఎస్ ఐపాస్ తెచ్చి పెట్టుబడులను ఆకర్షించామని, పెద్దసంఖ్యలో ఉద్యోగాలు సృష్టించామని, కానీ గిట్టనివారు చేసిన దుష్ప్రచారాన్ని నిరుద్యోగులు నమ్మడం దురదృష్టకరమని వాపోయారు. ప్రతిపక్షంలోనూ బీఆర్ఎస్ నిరుద్యోగుల పక్షాన పోరాడుతునే ఉన్నదని స్పష్టంచేశారు. అసెంబ్లీలో జీవో 29, 55 ద్వారా అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై గట్టిగా నిలదీశానని పేర్కొన్నారు. సీఎం పట్టించుకుంటలేరని, దళిత మంత్రి అయిన ఉప ముఖ్యమంత్రిని అడిగినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు.

కలెక్షన్ల సీఎం రేవంత్

విద్యాబుద్ధుల్లేని, క్రిమినల్ కేసులున్న సీఎంలలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిన వ్యక్తి మన ముఖ్యమంత్రిగా ఉండడం దౌర్భాగ్యామని హరీశ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా ఫెయిలైన రేవంత్‌రెడ్డి కలెక్షన్ల మంత్రిగా ఫస్ట్ ర్యాంకులో పాసయ్యాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన శాఖల పరిధిలోని అంశాలపై సమీక్షలు చేయడం మానేసి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చుండి సెటిల్‌మెంట్లు మాత్రం దర్జాగా చేస్తున్నారని నిప్పులు చెరిగారు.కేసీఆర్ పాలనలో పెట్టుబడిదారులకు రెడ్‌కార్పెట్ పరిచి స్వాగతించామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి, మంత్రులు పారిశ్రామికవేత్తల కణతలకు గన్నులు పెట్టి బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయం స్వయంగా మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత వెల్లడించిందని గుర్తుచేశారు. కమీషన్ల కోసం మంత్రులు పెడుతున్న ఇబ్బందులు భరించలేకే ఓ సిన్సియర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు.కర్నూలు బస్సు ప్రమాద మృతులకు కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, నిరుద్యోగులు నివాళులర్పించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, బీఆర్ఎస్ నేతలు గెల్లుశ్రీనివాస్ యాదవ్, ఏనుగుల రాకేశ్‌రెడ్డి తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే

సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌ల బాధ్యత అప్పగిస్తారా? అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమన్నారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు."వైఎస్సార్‌సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24x7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యసవర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారుఆ సంస్థ డైరెక్టర్ టీడీపీ నేత డాక్టర్ పవన్ కుమార్ దోనేపూడి. ఆయన గతంలో టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడుగా కూడా పని చేశారు. ఆయన సంస్థ టర్నోవర్ కేవలం రూ.5.52 కోట్లు మాత్రమే. అలాంటి ఆర్థిక సామర్థ్యం లేని సంస్థకు 108, 104 నిర్వహణ కాంట్రాక్టును ఎలా కట్టబెడతారు?. ఎంతో అనుభవం ఉన్న **GVK, EMRI** లాంటి సంస్థలను కాదని టీడీపీ నేత సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు?. అనుభవం లేని సంస్థకు బాధ్యత అప్పగించటం అంటే ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే. ప్రజల ప్రాణాలను గాలిలో పెట్టేలా టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు కట్టబెట్టటం సరికాదు. ఈ కాంట్రాక్టు ఇవ్వటం ద్వారా తెలుగుదేశం పార్టీ నెలకు రూ. 31 కోట్ల మామూళ్లు తీసుకుంటోంది" అంటూ విడుదల రజని ట్వీట్ చేశారు.కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత విజయమే, దేశం విజయమని ప్రధాని పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన 17వ రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 51 వేల మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పండుగ వేళ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలకు నియామక పత్రాలు అందుకోవడం ఆనందాన్ని రెట్టింపు చేస్తుందని ప్రధాని తెలిపారు. 'పండుగ ఉత్సాహం, ఉద్యోగం పొందిన విజయం.. ఈ రెండూ కలిసి 51 వేల మందికి పైగా యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. ఈ కొత్త ఆరంభం సందర్భంగా వారందరికీ, వారి కుటుంబ సభ్యులకు నా అభినందనలు'అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'ఈ రోజు మీరు పొందినవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కావు, ఇవి దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనేందుకు లభించిన అవకాశాలు. కొత్తగా నియమితులైన మీరంతా నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేస్తారని, భవిష్యత్ భారతం కోసం మెరుగైన వ్యవస్థలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని నేను విశ్వసిస్తున్నాను'అని అన్నారు. 'నాగరిక్ దేవో భవ'(పౌరుడే దైవం) అనే మంత్రాన్ని ఎప్పటికీ మరవవద్దని, సేవాభావం, అంకితభావంతో పనిచేయాలని ఆయన యువ కర్మయోగులకు సూచించారు. 'వికసిత భారత్ నిర్మాణం అనే సంకల్పంతో గత 11 ఏళ్లుగా దేశం ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో యువతదే ప్రధాన పాత్ర'అని ప్రధాని నొక్కి చెప్పారు. యువ సాధికారతకు తమ ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 'యువత ఆకాంక్షలను నెరవేర్చడంలో రోజ్‌గార్ మేళాలు శక్తివంతమైన మాధ్యమంగా మారాయి. ఇటీవలి కాలంలో ఈ మేళాల ద్వారానే 11 లక్షలకు పైగా నియామక పత్రాలను జారీ చేశాం'అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా, 'పీఎం వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ద్వారా 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ వెల్లడించారు. స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ కెరీర్ సర్వీస్ వంటి వేదికలు యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. యువత కోసం చేపట్టిన మరో కీలకమైన 'ప్రతిభా సేతు పోర్టల్'గురించి ప్రధాని మోదీ ప్రకటించారు. 'యూపీఎస్సీ తుది జాబితా వరకు చేరుకుని, ఎంపిక కాని అభ్యర్థులకు ఈ పోర్టల్ అవకాశాలు కల్పిస్తుంది. వారి ప్రతిభ వృథా కాదు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పుడు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు ఈ ప్రతిభావంతుల సేవలను వినియోగించుకుంటున్నాయి. యువత ప్రతిభను ఇలా సద్వినియోగం చేయడం ద్వారా భారత యువశక్తి ప్రపంచానికి తెలుస్తుంది'అని మోదీ అన్నారు. జీఎస్టీ సంస్కరణలు పండుగ సీజన్‌కు కొత్త ఊపునిచ్చాయని ప్రధాని అన్నారు. 'జీఎస్టీ బచత్ ఉత్సవ్ కారణంగా నిత్యావసర వస్తువులు చౌకగా మారాయి. దీంతో డిమాండ్ పెరిగింది. పెరిగిన డిమాండ్ ఉత్పత్తిని, సప్లై చెయిన్‌లను వేగవంతం చేసింది. ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెరిగితే కొత్త ఉద్యోగాలు వస్తాయి. అందువల్ల, జీఎస్టీ బచత్ ఉత్సవ్.. 'ఉపాధి ఉత్సవ్'గా కూడా మారుతోంది'అని ప్రధాని విశ్లేషించారు.

## త్వరలోనే ఫ్రీహోల్డ్‌కు స్వేచ్ఛ

కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం-1977లో చేసిన చట్టసవరణ, నిబంధనలకు లోబడి ఉన్న భూములకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే జిల్లా స్థాయి కమిటీలు ఇచ్చిన నివేదికల్లోని పలు అంశాలపై కూడా కీలక ప్రతిపాదనలు చేసింది. వాటన్నిటికీ ఉపసంఘం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే ఫ్రీహోల్డ్ కింద కొన్ని రకాల భూములను అనుమతించకూడదని ఆ శాఖ చేసిన ప్రతిపాదనలపై వచ్చే సమావేశంలో చర్చించి అధికారికంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.అసైన్డ్ భూమి కేటాయించి 20 ఏళ్లు పూర్తయి, లబ్ధిదారుల చేతుల్లోనే భూమి ఉంటే వాటిని నిషేధ జాబితా 22ఏ నుంచి తొలగించాలని, ఆ తర్వాత రైతులకు ఆ భూములపై శాశ్వత హక్కులు కల్పించాలని జగన్ ప్రభుత్వం 2023లో అసైన్డ్ చట్టాన్ని సవరించింది. ఈ విధానం అమలుకు 2023 డిసెంబరులో జీవో 596 తీసుకొచ్చింది. అయితే నాటి ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నేతలు కుమ్మక్కై.. 13.59 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే విచారణ చేయించింది. జగన్ సర్కారు 5.74 లక్షల ఎకరాలను అక్రమంగా, చట్టవిరుద్ధంగా నిషేధ బాబితా నుంచి తీసేసినట్లు తేలింది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని గత ఏడాది ఆగస్టులోనే ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై నిషేధం విధించింది. ఈ సమస్య తేలేవరకు నిషేధం పొడిగిస్తూ వస్తోంది.. సమస్య పరిష్కారానికి ఈ ఏడాది మార్చిలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. చర్చోపచర్చలు సాగినా అది కూడా సత్వర నిర్ణయం తీసుకోలేకపోయింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకున్నారు. వీలైనంత త్వరగా ఫ్రీహోల్డ్ భూములపై నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో గత రెండు సమావేశాల్లో ఉపసంఘం కీలక అంశాలపై చర్చలు జరిపింది. అసైన్డ్ చట్టం పరిధిలో ఉండి.. జీవో 596 మార్గదర్శకాల ప్రకారం అర్హత సాధించిన 7.85 లక్షల ఎకరాల భూమిని ఫ్రీహోల్డ్‌కు అనుమతించాలని రెవెన్యూ శాఖ తాజాగా ప్రతిపాదించింది. భూమి లబ్ధిదారు చేతిలోనే ఉండి సాగు చేసుకుంటుంటే.. అలాంటి వాస్తవికమైన కేసుల్లో ఫ్రీహోల్డ్ జరిగేలా చూడాలని సూచించింది. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించారు. పోరంబోకు, షరతుగల పట్టాలున్న భూములు, చుక్కల భూములు, సర్వీస్ ఇనాం (దేవదాయ) భూములపై వచ్చే సమావేశంలో చ ర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధ జాబితా నుంచి తొలగించిన 5.74 లక్షల ఎకరాల భూములను తిరిగి 22ఏలో చేర్చాలన్న ప్రతిపాదనను కూడా సబ్‌కమిటీ ఆమోదించింది. అలాగే పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు మొదలైనవాటికి ఇకపై లీజు ప్రాతిపదికనే కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయించింది.రాష్ట్రంలో వేల కోట్ల విలువైన వక్ఫ్ భూముల అన్యాక్రాంతంపై మంత్రివర్గ ఉపసంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఉన్న ఖరీదైన భూములు దురాక్రమణకు గురవుతున్నాయని మం త్రులు అనగాని, పయ్యావుల సబ్‌కమిటీ భేటీలో ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎలాగూ ఆ భూములను కాపాడలేకపోతున్నాం. వాటిని అమ్మేయడమో.. లేదా ఆక్రమించుకున్న వారికే రెగ్యులరైజ్ చేయడమో పరిశీలన చేయండి' అని మైనారిటీ సంక్షేమ శాఖలోని కీలక అధికారి సూచించినట్లు తెలిసింది. మంత్రులిద్దరూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## మా మిత్రులుగా ఉండి, మాతో భోజనాలు చేసి... బీజేపీకి సహకరించారు

నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) గెలుచుకోవడం సంతోషంగా ఉన్నప్పటికీ, మిత్రపక్షాల దగా కారణంగా ఒక సీటును బీజేపీకి కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీనగర్‌లో విలేకరులతో ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. "నాలుగు సీట్లనూ గెలుచుకోవడానికి నేషనల్ కాన్ఫరెన్స్ అన్ని విధాలా ప్రయత్నించింది. కానీ, చిరకాలంగా మాతో కూటమిలో ఉన్న కొందరు మిత్రులు చివరి నిమిషంలో మాకు ద్రోహం చేశారు" అని ఒమర్ అన్నారు. "మాతో కూర్చుని, మాతో కలిసి భోజనం చేసిన వాళ్లే చివరికి బీజేపీ వైపు నిలబడటం దురదృష్టకరం. నేను వారి పేర్లు చెప్పదలుచుకోలేదు, ప్రజల ముందు వారే దోషులుగా నిలబడ్డారు" అని ఆయన వ్యాఖ్యానించారు.ముఖ్యంగా హంద్వారా ఎమ్మెల్యే సజ్జాద్ లోన్ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం బీజేపీ అవకాశాలకు స్పష్టంగా మేలు చేసిందని సీఎం పేర్కొన్నారు. "ఆయన కొన్ని కారణాల వల్ల ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు, కానీ ఆయన చర్య పరోక్షంగా బీజేపీకి లాభం చేకూర్చింది" అని ఒమర్ వివరించారు.ఈ సందర్భంగా ఎన్‌సీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్, స్వతంత్ర శాసనసభ్యులకు ఒమర్ అబ్దుల్లా కృతజ్ఞతలు తెలిపారు. "నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన ఒక్క ఓటు కూడా వృథా కానందుకు నేను సంతృప్తిగా ఉన్నాను" అని ఆయన అన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ, ఇతర పార్టీల సభ్యులతో సహా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఎన్‌సీ నుంచి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు పార్లమెంటులో కీలక ప్రజా సమస్యలను లేవనెత్తుతారని ఆయన తెలిపారు. "జమ్మూకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను వారు పార్లమెంటులో బలంగా వినిపిస్తారు. అలాగే, ఈ ప్రాంత ప్రత్యేక హోదాకు సంబంధించి మా అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని ముందుకు తీసుకెళతారు" అని ఒమర్ స్పష్టం చేశారు.మరోవైపు, వినూత్నమైన ఉద్యానవన కార్యక్రమాల ద్వారా కశ్మీర్ లోయలో పర్యాటక సీజన్‌ను పొడిగించినందుకు ఫ్లోరికల్చర్ విభాగాన్ని సీఎం ప్రశంసించారు. "కశ్మీర్‌లో వేసవి తర్వాత పూలు పూయవనే అపోహ ఉండేది. తులిప్ గార్డెన్‌తో పర్యాటక సీజన్‌ను ముందుగా ప్రారంభించి, గుల్-ఎ-దావూద్ గార్డెన్‌తో పొడిగించడం ద్వారా పర్యాటకాన్ని గణనీయంగా పెంచవచ్చని మేము గ్రహించాం" అని చెబుతూ, ఇందుకు కృషి చేసిన తోటమాలి, అధికారులందరినీ ఆయన అభినందించారు.

అఖండ భూమి

ఆదివారం 26-10-2025

## గొల్ల కురుమలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి



**భువనగిరి అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** గొల్ల కురుమలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గొల్ల కురుమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయాలకు అతీతంగా, తమ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గొల్ల కురుమ సామాజిక వర్గం అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించి, తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల చిరంజీవి యాదవ్, బెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు....

## నేడే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం లాటరీ....



**భువనగిరి అక్టోబర్ 25.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో ఉదయం 11 గంటలకు మద్యం దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి చెప్పారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమక్షంలో చేపడుతామని తెలిపారు. 2025, 27 సంవత్సరానికి గాను జిల్లాలో గల 82 మద్యం దుకాణాలకు గాను 2776 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ దరఖాస్తులనుండి 82 మద్యం దుకాణాల విజేతలను ఎంపిక చేయనున్నట్లు వివరించారు.....

## నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం....

మంత్రి వివేక్ వెంకటస్వామి....





**హైదరాబాద్ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట డివిజన్లో అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ విశ్వాసం చూపించి, నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాల్వపల్లి యువకులు



**రాజపేట అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 16వసారి రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ నరేష్. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గల పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన యువకులు రక్తదానం చేశారు. 16వసారి రక్తదానం చేసిన నరేష్ ను డిసిపి అభినందించారు. మొదటిసారి రక్తదానం చేసిన యువకులలో ఇంజ కరుణాకర్, నాని, కార్తీక్, సాయి లను ఎస్ఐ అనిల్ కుమార్ అభినందించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వారందరికీ ఎస్సై అనిల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.....

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత విజయం ఖాయం....



**భువనగిరి అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లోని రెండవ బూత్ నెంబర్ 333, 322 లు గల స్వరాజ్ నగర్, బంజారా నగర్ లలో ఇంటింటికి వెళ్లి, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు నర్సిరెడ్డి, బూత్ నాయకులు, కుత్బుల్లాపూర్, భువనగిరి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## అంజయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కుమ్మరి సంఘం నాయకులు....



**ఆలేరు అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం నాయకులు కట్కూరి అంజయ్య మరణించిన విషయం తెలుసుకున్న మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ కుమ్మరి సంఘం నాయకులతో కలిసి అంజయ్య పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య మరణం కుమ్మరి సంఘానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేష్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, కట్కూరి సిద్ధులు, సాయి గూడెం అధ్యక్షులు గంగాధరి పరమేష్, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి రవి, నాయకులు కృష్ణమూర్తి, గోపి, కరుణాకర్, కొల్లూరు కుమ్మరి సంఘం సభ్యులు, అంజయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన బబ్బూరి....



**తుర్కపల్లి అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ లోని 355, 365 బూతులలో తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసే మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్....



**బూర్గంపాడు అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** అతివృష్టి, అనావృష్టితో నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని టేకుల చెరువు గ్రామానికి చెందిన పత్తి రైతు తేజావత్ బద్రు పత్తి చేనును ఆయన సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు బతికే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పత్తి విత్తనాలు వేసిన నాటి నుండి విపరీతమైన వర్షాలు కురవడం వల్ల పత్తి చేలు ఊట పుట్టి పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. రైతు విత్తనాల కోసం పెట్టిన పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి రైతులు ఈ సంవత్సరం దళారి చేతిలో మోసపోయే పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వింటాల్ పత్తికి నాలుగు వేల నుండి 4500 మాత్రమే రైతులకు ఇస్తున్నారని తెలిపారు. నాలుగు వేల నుండి 1500 రూపాయలు కూలీలకు ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. మిగిలిన 3500 రూపాయలలో రైతు పెట్టిన పెట్టుబడి డబ్బులు పోను, పంట కోసం రైతు చేసిన శ్రమ వృధా అవుతుందని చెప్పారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసి క్వింటాల్కు 8వేల రూపాయలు చెల్లించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. రైతులను మోసం చేస్తున్న దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, పత్తి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. లేకుంటే పత్తి రైతుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుంటుక కృష్ణ, పాండవుల సైదమ్మ, తేజావత్ వసంత, ఇస్లావత్ నాగేశ్వరరావు, తేజావత్ రాకేష్, సకుర్, తదితరులు పాల్గొన్నారు....

# జమ్మూ కాశ్మీర్ విలీన దినోత్సవం.. భారత ఐక్యతకు ప్రతీక..!

కవి,లెక్చరర్ శేషారావు వైద్య..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భారత చరిత్రలో అక్టోబర్ 26 ఒక చారిత్రక దినం .1947 లో మహారాజా హరిసింగ్ భారత దేశంలో విలీన పత్రం పై సంత కం చేశారు.దీనితో అది భారత్ భూభాగంలోకి వచ్చింది. అయితే అన్ని సంస్థానాధీశాలు, రాజవాడాలు విలీనమైన జమ్మూ కాశ్మీర్ మాత్రం స్వాసంత్ర్యంగా ఉండాలని కోరుకుంది. పాకిస్తాన్ కాశ్మీర్ పై దాడి చేయడం తో పరిస్థితి విషమించింది. 1965, 1971,1999 ,2025 ఫహల్గాందాడులు చేసింది. కాశ్మీర్ పై అసత్య ఆరోపణలు, ఐక్య రాజ్యసమితి జోక్యం చేసుకోవాలని, పాకిస్తాన్ పాలకులు భారత్ వ్యతిరేకత లేనిది మనుగడ సాగించలేరు. దశాబ్దాల నుండి ప్రేరిపిత ఉగ్రవాదం ప్రోత్సహిస్తూనే ఉంది..మహారాజా హరిసింగ్ పాకిస్తాన్ దాడుల నుండి రక్షణ కొరినారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వం "ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్ విలీన పత్రం పై సంతకం చేశారు.భారత దేశ సైన్యం శ్రీనగర్ చేరి పాకిస్తానీ దళాలను వెనక్కి నెట్టి వేసింది. అప్పుడు భారతదేశ అవిభాజ్య భాగంగా మారింది. దశబ్దాల తర్వాత 2019 భారత ప్రభుత్వం 370 ని ఆర్టికల్రద్దు. చేయడం ,దానికి ఉన్న ప్రత్యేక హోదా పోయింది. లాడక్ , జమ్మూకాశ్మీర్ గా వీడదీశారు లాడక్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేశారు. స్వదేశంలోనే దీన్ని వ్యతిరేకించే వారు ఉన్నారు. మెజారిటీ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.రాజకేయ పార్టీలు తమ ప్రయోజనాల కోసం రెండు మతాలు కోణంలో చూస్తున్నారు. పాకిస్తాన్ దాడుల వల్ల కాశ్మీర్ పండితులు తమ ఉనికిని కోల్పోయారు. భిన్నత్వంలో ఏకత్వమే భారత బలం. దేశసమగ్రత కంటే ఏది గొప్పదికాదు.రాజకీయకోణంలో గాయాన్ని పూర్తిగా తుడిచి వేసి పాకిస్తాన్ ఎప్పుడు గెలువదు. పక్కలో బల్లెంల దాడులు చేస్తూనే ఉంటుంది. సామాన్య ప్రజలు ఎప్పుడు సమైక్యత వైపు మాత్రమే నిలబడ్డారు.జై హింద్ జై భారత్.

# నేడే తొలి రాష్ట్రపతి జయంతి...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అధికారమంటే సేవ చేయడమే కానీ ఆధిపత్యం ప్రదర్శించడం కాదు. భారత తొలి రాష్ట్రపతి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి జన్మదినం. స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో ఆయన పేరు స్వచ్ఛత, సేవాభావం వినయానికి ప్రాతికగా నిలుస్తుంది. 1884లో బీహార్ లో జన్మించి న రాజేంద్రప్రసాద్ విద్యావంతుడు,న్యాయవాది,ఆలోచన పరుడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో ఉన్నత విద్యను పూర్తి చేసి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. కానీ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ నుంచి పిలుపు అందుకున్న క్షణం నుండి ఆయన జీవిత దశ మారిపోయింది. చంపారన్సత్యాగ్రహం,సహాయనిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమా ల్లో పాల్గొని విశిష్ట సేవలు అందించారు. భారత రాజ్యాంగం రూపొందించుకున్న తర్వాత 1950 సంవత్సరంలో దేశపు తొలి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పదవిలో ఉన్నప్పటికి గాందేయ విలువలను ఆచరణలో కొనసాగించారు. సరళ జీవనం పారదర్శక వైఖరి దేశసేవ పట్ల అంకితభావం ఆయన వ్యక్తిత్వానికి మూల సూత్రాలు. రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా సేవ లు అందించి ప్రజల మన్ననలను పొందిన అరుదైన నాయకుడు. 1954లో ఆయనకు భారతదేశ అత్యున్నత గౌరవం భారతరత్న ప్రధానం చేయబడింది. ఆయన చూపిన నిజాయితీ,నిస్వార్థసేవ మార్గం నేటి ప్రజా ప్రతినిధులకు మార్గ దర్శకంగా నిలుస్తుంది. రాజేంద్రప్రసాద్ జీవితం మన నేర్పే విషయం ఒకటి. అధికారమంటే సేవ చేయడమే", ఆధిపత్యం ప్రదర్శించడం కాదు. ఈ దేశం ఆయన చేసినసేవలకు ఎప్పుడు రుణపడి ఉంటుంది.ఘనంగా నివాళులు కూడా ఇస్తుంది.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన భక్తులు





**ఆలేరు అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** కార్తీక మాసం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం నాడు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.....

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, రాలేరు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన కుమ్మరాజుల కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు కుమారస్వామి నివాసానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా వెళ్లి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. తదనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్ గౌడ్, నాయకులు మధుసూదన్ రెడ్డి, పేరపు రాములు, కొరటూరి సిద్ధులు, గుమ్మడి సోములు, దంతూరి స్వామి, కొరుటూరి సతీష్, పేరపు అంజి, చక్కెళ్ల కాటం, పేరపు కృష్ణ, జూకంటి ప్రదీప్, నోముల వెంకటేష్, కొమ్మరాజుల మల్లేష్, వెంకటేష్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## అశ్రుగీతం జీవితంనిత్య ప్రయాణం

ఎగుడు దిగుళ్లు అనివార్యం.పూలు మాత్రమేనా!ముళ్ళు రాళ్ళూ స్వాగతం పలుకుతుంటాయిఅక్కడక్కడ. అలలను ఎదురీదుతూ గమ్యాల వైపు చేతులీదాల్సిందే. మార్గ మధ్యలో తిమింగలాలు నోరు తెరిచి కాపు కాస్తునే ఉంటాయి. మొసళ్ళు అమాంతం మింగేయడానికి ప్రణాళికలు రచిస్తుంటాయి. అయినా తప్పదు ఈ ఆయణం. వేగం మనసును ఆవహించినపుడు గాలిని ఎదురీదుతూ ఆ గాల్లోనే పల్టీలు కొడుతుంది జీవితం. ఎప్పుడు ఎలా దారి దిశ మారుతుందో ఎవరికి తెలుసని! వెలుగుపైజి అమాంతం చిమ్మన చీకట్లు కుండపోతగా కురిసి ఉక్కిరి బిక్కిరి చేస్తూ ఊపిరి గొంతును నొక్కుతున్నాయి. సృష్టికర్త నాటకంలో పాత్రధారులమనిజి ఎంతగా తెలిసినా! నిష్క్రమణే ఉదాత్తంగా ఉండటం లేదు కొన్ని పాత్రల్లో. సన్నివేశాలుజి రక్తి కట్టడానికి రక్తం ఒలకాల్సిందేనా! రోడ్లు ఇప్పుడు అనకొండలై మింగేస్తున్నాయి. ఆదమరచి సుఖ ప్రయాణాన్ని స్వప్నిస్తున్న ప్రయాణికులను గమ్యం ముంగిట్లో పై పిలుపు రావడం, తెల్లారే లోపే బతుకులు తెల్లారిపోవడం ఓ విషాదం. చేరుకున్నామన్న పిలుపుకువెయ్యి చెవులతో ఎదురుచూస్తున్న బంధువులకు,ఆప్తులకు అపశృతులు వింత పల్లవి అందుకున్నాయి. చరణాల్లో వణుకు పుట్టించాయి. ఒక్కరి,ఇద్దరి నిర్లక్ష్యం శాశ్వత బెంగను రోడ్డు పొడుగూతా రక్తాక్షరాలతో చీకట్లో లిఖించిన అశ్రుగీతం ఇది. కూర్చున్న చోటే బుగ్గిపాలు అయ్యింది జీవన కావ్యం. విరామ చిహ్నం వాక్యం మధ్యలోకి చొరబడుతూ.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ



**వలిగొండ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన కళ్లెం యాదమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టేటి జనార్దన్ రెడ్డి శనివారం నాడు యాదమ్మ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ సైతం యాదమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, ఆరుగురు మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు బైకాని ముత్యాలు, మత్స్యగిరి ఆలయ కమిటీ ధర్మకర్త బండి రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, గ్రామ మచ్చ కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, భద్రబోయిన రాజు, ఎర్ర వెంకయ్య, దశరథ, కొప్పుల దాసు, లోతుకుంట బాలరాజు, పాండాల కుమార్, సతీష్, బత్తిని శంకరయ్య, యాదమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## కృత్రిమ కన్నును అమర్చుకున్న అమెరికా నగల వ్యాపారి



**హైదరాబాద్ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** అమెరికాలోని అలా భామకు చెందిన స్లేటర్ జోన్స్ అనే నగల వ్యాపారి తీవ్ర అనారోగ్యంతో కొన్ని సంవత్సరాల క్రితం తన కంటి చూపును కోల్పోయారు. లెటర్ సొంత దుకాణంలోని వజ్రాలతోనే కృత్రిమ కన్నును తయారు చేసుకున్నాడు. నా కంటిన్యూ కోల్పోయా కానీ దానికి బదులు నా జీవితంలోకి కొత్త కాంతిని తీసుకొచ్చా అని జోన్స్ సామాజిక మాధ్యమాలలో పేర్కొన్నారు....

## కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ పథకాలతో మహిళల ఆర్థిక భద్రతకు తోడ్పాటు : మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి













**అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి తోడ్పాటు అందిస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్లో శనివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 341 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి అన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. ప్రతి లబ్ధిదారుని దగ్గరికి ప్రభుత్వ పథకాల ఫలితం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజక వర్గం లోని కంది మండలం లో - 41 మంది , కొండాపూర్ మండలం - 83, సదాశివా పేట - 46, సంగారెడ్డి మండలం లోని - 171 మంది ,మొత్తం 341 మంది లబ్దిదారులకు 3కోట్ల 41 లక్షల 39 వేల 556 రూపాయల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను %u+××జ% చైర్పర్సన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలసి పంపిణి చేశారు . చింతా ప్రభాకర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ , సంగారెడ్డి ఆర్డీవో రాజేందర్ , ఇతర ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు .

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలి : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ **(Special Intensive Revision)** ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు . శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ అధికారులు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ౹2002 ఎలక్టోరల్ జాబితాతో పోల్చి 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేయబడిందని, ఈ ప్రక్రియలో ఓటర్లను నాలుగు కేటగిరీలుగా విభజించామని తెలిపారు.

కేటగిరీ %ూా%: 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 జాబితాల్లో రెండింటిలోనూ ఉన్న ఓటర్లు

కేటగిరీ %దీ%: 1987 కంటే ముందు జన్మించి 2002 జాబితాలో లేకుండా 2025 జాబితాలో ఉన్న ఓటర్లు

కేటగిరీ %జ%: 1987 నుండి 2002 మధ్య జన్మించి 2025 జాబితాలో ఉన్న ఓటర్లు

కేటగిరీ %ఙ%: 2002 నుండి 2007 మధ్య జన్మించిన ఓటర్లు

ఈ నాలుగు కేటగిరీల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మొదట కేటగిరీ '%ూా%' జాబితాను %దీూా% యాప్ ద్వారా ధృవీకరించాలని, ఆ సమాచారం ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుందని చెప్పారు. అనంతరం కేటగిరీ %జ, ఙ% లలో ఉన్న ఓటర్లను కేటగిరీ %ూా% ఓటర్లకు మ్యాపింగ్ చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను %ూజు=ూ% ల ఆధ్వర్యంలో %దీూా% సూపర్‌వైజర్లు, %దీూా% లు వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, %దీూా% లు , %దీూా% సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందుగా కేటగిరీ %ూా% ఓటర్ల ధృవీకరణ పూర్తయ్యాక కేటగిరీ %జ, ఙ% లను కేటగిరీ %ూా% కు లింక్ చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలి

చంద్రశేఖర్ సిఐటియు జిల్లా కన్వీనర్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని కలిసి స్థానిక సమస్యల పైన సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మెమోరాండం అందించారు. మున్సిపల్ కార్మికులకు కుటుంబంలో చనిపోయిన కార్మికులు 60 సంవత్సరాలు నిండిన కార్మికులు ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జీవో ఉన్న గాని కామారెడ్డి మున్సిపల్ లో అమలు కావడం లేదు. అనారోగ్య రీత్యా బంద్ అయిన కార్మికులను డ్యూటీలోకి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. తీసివేసిన కార్మికులకు ఐదు నెలల బకాయి జీతాలు అందించి తిరిగి డ్యూటీలోకి తీసుకోవాలి ఆరోగ్యం బాగాలేని కార్మికుల అవసర నిమిత్తం ఉన్నవారికి వదిలిపెట్టుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. సంవత్సరానికి 15 సాధారణ సెలవులు అందించి వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సెలవులు యధావిధిగా పాత పద్ధతిన వాటర్ వర్క్స్ విభాగాలు అమలు చేయాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ఒక సంవత్సరం డబ్బులు కటింగ్ అవుతుందని అన్నారు. కార్మికుల అకౌంట్లో ఇప్పటివరకు జమ కాలేదు దీనివలన కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ లేనందువలన వైద్య సౌకర్యం అందడం లేక అప్పులు చేసి ప్రైవేట్ హాస్పిటల్లో చూపెట్టుకున్న పరిస్థితి , శానిటేషన్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. వారికి నచ్చిన వారికి ఒక విధంగా నచ్చని వారికి ఒక విధంగా చూస్తున్నారాణి అన్నారు.మహిళ కార్మికులను దూర ప్రదేశాలకు పంపిస్తున్నారు. వారి ఇష్టానుసారంగా చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని, చనిపోయిన వారు 60 సంవత్సరాలు నిండిన వారు సుమారు 38 మందిని తీసివేశారు అని అన్నారు. వార్డులలో కార్మికులు లేక ఒక్కోళ్లే చేయవలసిన పరిస్థితి వస్తుందని ,ఆ కార్మికులను తీసుకుంటే వార్డుకు ఒక్కరిని ఇచ్చిన కనీసం ఒక్కొక్క వార్డ్ లో ఇద్దరి నుంచి ముగ్గురు వరకు ఈ పట్టణ ప్రజలకు సేవ చేయవచ్చు ఒక ట్రాక్టర్ పైన నలుగురు కార్మికులు ఇవ్వాలన్నారు. ఇద్దరినీ సరి చేయడం వలన కార్మికుల మీద పని భారం ఎక్కువ అవుతున్నదని అన్నారు. యధావిధిగా సానిటేషన్ సి ఆర్ ప్రకారం 271 మందిని యూనియన్ ద్వారా తీసుకోవాలన్నారు. వాటర్ వర్క్స్ లో పాత పద్ధతిలోనే లీవులు అమలు చేయాలన్నారు. ఫిల్టర్ బెడ్ల వద్ద సంపుల వద్ద పనిచేసే కార్మికులకు 12 గంటలు కాకుండా ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి లేదా అధిక ఓవర్ టైం కట్టివ్వాలన్నారు.వాల్ ఆపరేటర్లకు బోరు చెడిపోయిన కాలిపోయిన స్పెషల్ ఆఫీసర్ ని పిలిపించుకొని ఫోటో దిగి ఆ ఫోటోను ఆపరేటర్ కడిగిపియ్యాలి. దీనివలన ఆపరేటర్కు 40 రూపాయలు చొప్పున ఖర్చు అవుతున్నాయి. ఫోటో విధానాన్ని తీసివేయాలి లేదా వార్డు ఆఫీసర్ కి బాధ్యత ఇవ్వాలన్నారు. వాటర్ వర్క్స్ మహిళా కార్మికులను శానిటేషన్ లో ఇద్దరు పని చేస్తున్నారు అని ఆరోపించారు. యధావిధిగా వాటర్ వర్క్స్ లో కి పంపించాలి డివైడర్ లో పార్కులో చేసే కార్మికులకు రక్షణ కల్పించాలన్నారు . దీనికి కమిషనర్ స్పందిస్తూ ఎవరికి లీవులు తగ్గించమని డ్యూటీలు మార్చమని బోర్ ఫోటోలను వాట్సప్లో పంపితే సరిపోతుందని చెప్పారు. కిందిస్థాయి అధికారులకు చెప్పి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని వారికి తెలియజేయడం జరిగిందని అన్నారు. లేనియెడల ఆందోళన పోరాటాలకు పోతామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు ,ఎండి మహబూబ్ అలీ ,జిల్లాప్రధాన కార్యదర్శి నాయకులు ఏ రాజు, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 25భావితరాలకు స్ఫూర్తిదాయకం




ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి

సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం

దేశం ముందు... ఆ తర్వాతే.ఏదైనా

మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్ లో




మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

**అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్- మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ట భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దుచేసి, కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలి

కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపు...

**ఆలేరు అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి అత్యంత నష్టదాయకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమించి, కార్మిక హక్కుల సాధన కోసం ముందుకు రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో సిఐటియు 11వ మండల మహాసభ మోరిగాడి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తూ, కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ విధానాల వలన కార్మిక వర్గం అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, కార్పొరేట్ శక్తుల పాదాల కింద నలిగిపోయే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మికుల పని గంటలను ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు దేశంలోని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసేందుకు రూపొందించారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేసి, కార్మిక చట్టాల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. గత సాధారణ సమ్మెలో కోట్లాదిమంది, భారత కార్మిక వర్గం కార్పొరేట్, సామ్రాజ్యవాదం అనుకూల మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి భవిష్యత్తులో కార్మిక వర్గం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, బీడీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కాంట్రాక్టు వెల్ఫేర్ పండు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్పోర్ట్ రంగంలో సైతం తీసుకువచ్చిన నూతన చట్టాల వలన యాజమానులు, డ్రైవర్లు సైతం అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నూతన చట్టాలను రద్దుచేసి, పాత చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం మండల కన్వీనర్ గా సంగి రాజు, సభ్యులుగా దూడల శ్రీధర్, ఎన్ ఐలయ్య, బైరపాక అశోక్, మద్దేబోయిన ఉప్పలయ్య, అల్వాల యాదగిరి, పైసా రమేష్, గ్యార అశోక్, గ్యాదపాక యాదగిరి, కుమారస్వామి, కేతవత్ లక్ష్మి, సంపత్ పద్మ, పట్టణ కన్వీనర్ గా మోరిగాడి రమేష్, సభ్యులుగా అంగిరేకుల సత్యం, సుంకరి బాలరాజు, గొట్టిపాముల ధనలక్ష్మి, బింగి అన్నపూర్ణ, కటకం సుదర్శన్, వడ్డేమాన్ బాలరాజు, పర్వ నాగరాజు, బ్రహ్మాచారి, భీష్మాచారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహా సభలకు సౌహార్ద ప్రతినిధులుగా గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ధూపటి వెంకటేష్, ఘనగాని మల్లేశం, సాయిని కళ్యాణ్, ఎండి మసూద్, మొరిగాడి వందన, చెక్క పరశురాములు, వడ్డేమాన్ విప్లవ్, గోపాల జగన్ లు హాజరు కాగా గౌతమి ఎక్స్ ప్లోజివ్స్, మిషన్ భగీరథ, బజారు హమాలి, రిసోర్స్ పర్సన్, మధ్యాహ్న భోజన పథకం, గోపాలమిత్ర, గ్రామీణ హమాలీ రంగాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు....




# చండూర్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..!!



**చండూర్ అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** చండూరు పట్టణంలో (శెనిగకుంట)చెరువు సుందరీకరణ లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోనీ శెనిగకుంట కు అమృత్ 2.90 వ్యయం శంకుస్థాపన పనులకు శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూరు మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత-వెంకటేష్ యాదవ్,గాంధీజీ విద్యాసంస్థలు చైర్మన్, ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సత్యం,మాజీ సర్పంచ్ కావాలి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమనపల్లి శేఖర్ గౌడ్,అంగడిపేట తాజా మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు...

## నవంబర్ 1తేదీన ప్రారంభం కానున్న కామారెడ్డి ఛాంపియన్స్ లీగ్ క్రికెట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** క్రికెట్ క్రీడాకారులకు క్రీడా అభిమానులకు కామారెడ్డిలో ప్రారంభం కానున్నధని, కామారెడ్డి ఛాంపియన్స్ లీగ్ అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు విపుల్ జైన్, డాన్ దేవ, శ్రీకాంత్ రెడ్డి, రోహిత్ కుమార్, నవీన్ తదితరులు ప్రకటనలో తెలిపారు.

పోటీలో పాల్గొనాలనుకునే వారు క్రింది నిబంధనలు పాటించాలని అన్నారు.

1.లెదర్ బాలు తో (గ్రేస్) ఆడించబడును
2.మండలానికి ఒక టీముగా పాల్గొనాలని
3.కామారెడ్డి జిల్లా వాసులు మాత్రమే
4.ఎవరి కిట్టు వారిదే
5.ఎంపైర్ తుది నిర్ణయం
6.ప్రవేశ రుసుము 4,999/
7.రంగు దుస్తువులు
తెలుపు రంగు బంతి
8.ధ్రువ పత్రాలు సమర్పించవలెను పాన్ కార్డ్ ఆధార్ కార్డ్
9.మొదటి బహుమతిగా 24999/
10.రెండో బహుమతిగా 11999/
12.కామారెడ్డి జిల్లాలో పనిచేయు ప్రభుత్వం ఉద్యోగులు,పోలీసులకు మరియు వైద్యులకు ప్రవేశం కలదు
13. ప్రవేశానికి చివరిది 29.10.2025
14. టోర్నమెంట్ ప్రారంభ తేదీ 1.11.2025
15. ఐసీసీ %ు%20 రూల్స్ వర్తిస్తాయి అని తెలిపారు.
మిగతా వివరాలకై కింది నెంబర్లకు సంప్రదించగలరు.
9885587982
7036125805
7386485142
9014696606..

## వేలాది మందికి నాణ్యమైన ఆహారం అందిస్తున్న అక్షయపాత్ర కృషి ప్రశంసనీయం మంత్రి దామోదర్ రాజనర్సింహ









**అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కంది మండలం లో హరే కృష్ణ మూమెంట్ అద్వర్యం లో ఎంతో ప్రతిష్టాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణం లో భాగంగా నిర్వహించిన మహా నరసింహ హోమము , గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ... ఎంతో ప్రతిష్టాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్ఠించి సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని , విలువలను ప్రాచుర్యం లోకి తేవటానికి అద్భుత ఆధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు . ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహ , %ు+××జ% ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలసి ప్రారంభించారు . అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు . ఆధునిక వంట గదులను , స్నాక్స్ ,ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్ , కటింగ్ మెషిన్ లను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన క్యామ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తుర్కగూడ గ్రామానికి చెందిన ఏనుగు బుచ్చి రెడ్డి పితృమూర్తి ఏనుగు జంగారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం శనివారం మృతుని నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## తమ హక్కుల సాధనకై కార్మికులు ఉద్యమించాలి....

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పిలుపు....




**భువనగిరి అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏఐటిసి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న శ్రామిక వర్గాన్ని విస్మరించి, బడా కుబేర్లకు దేశ సంపదను అప్పజెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ప్రయత్నాలలో భాగంగానే కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేస్తూ. పనిగంటలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా 12 గంటలకు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని అన్నారు. దేశంలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస పని భద్రత, సౌకర్యాలు లేక పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతం అని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ల ను అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ల ను అమలు చేయడం వలన దేశంలోని కార్మిక వర్గం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం సంఘటితంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న జరిగే ఐఏటిసి 16వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఏఐటిసి పోరాట చరిత్రను అన్ని రంగాల కార్మికులకు, ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గ నాయకులకు సూచించారు. ఏఐటీయూసీ జండా దిమ్మెలు ఉన్నచోట రంగులు వేసి, తోరణాలు అలంకరించి, ఏఐటిసి జండాలను ఆవిష్కరించి, ర్యాలీలు, సభలు నిర్వహించి, పండుగ వాతావరణాన్ని మైమరిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నూతన కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, గౌరిగే నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శిలు ఘనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, నాయకులు సామల శోభన్ బాబు, చిలువేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు ముంతాజ్ బేగం, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ళ శంకరయ్య, గౌరవంతుల శ్రీనివాస్, కళ్లెం సిద్దులు, సిల్వాద్రి రవీందర్, నిర్మల, సంధ్య, లక్ష్మి, సైదులు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 26-10-2025

## ఎంబిబిఎస్ సీటు సాధించిన సైదా కతేజ ఫాతిమాను అభినందించిన ఆలీ నవాబ్....




**కరీంనగర్ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** ఇటీవల ప్రకటించిన నీటి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి, ఎంబిబిఎస్ సీటు సాధించిన కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ రిజ్వాన్ ఆయిషా ఫాతిమా దంపతుల కుమార్తె సైదా ఖాతేజా ఫాతిమా నీటి పరీక్షలో 415 మార్కులు సాధించి, సురభి మెడికల్ కళాశాలలో ఏ కేటగిరి లో సీటు సాధించిన విషయం తెలుసుకున్న టీడబ్ల్యూజేఏ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ అభినందనలు తెలుపుతూ సైదా కాతేజా ఫాతిమాను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత లక్ష్యసాధన కోసం కృషి చేస్తూ, తల్లిదండ్రులు షాహిన్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ ఆశయాలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్న చిన్నారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## చేనేత రుణమాఫీ, భరోసా అమలు చేయాలని కార్మికుల ధర్నా..!!





**చండూరు అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** చండూరు....చేనేత కార్మికులకు వెంటనే రుణమాఫీ చేసి,చేనేత భరోసా పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేయాలని చండూరు మున్సిపాలిటీకి చెందిన చేనేత కార్మికులు శనివారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. చేనేత కార్మికుల సమస్యలపై నినాదాలు చేశారు. చేనేత రుణమాఫీ ప్రకటించి పది నెలలు అవుతున్నా నేటికి అతిగతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కుటుంబానికి నెలకు 2,000 చొప్పున అందించాల్సిన చేనేత భరోసా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని. ఇందుకు కావలసిన పత్రాలను కార్మికులు సమర్పించారని కానీ నేటికీ నెలలు అవుతున్న పథకం కాగితాలకే పరిమితమైందని తెలిపారు. నెలవారీగా త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద జమ చేస్తున్న మొత్తానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటా పెండింగ్ లో ఉందని వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిర్లక్ష్యం వీడకుంటే ఆందోళన బాట పట్టక తప్పదని.... ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో చంద్రశేఖర్,ఆర్ఐ ప్రసన్నలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపకుడు రాపోలు ప్రభాకర్, సంగెపు విష్ణుమూర్తి, గజం రాజు, చెరుపల్లి రాజు, గంజి వెంకటేశం, చెరుపల్లి సుదర్శన్, రుద్ర మార్కండేయ, వనం రామకృష్ణ, రావిరాల శ్రీను, కర్నాటి రవి, ఆనందపు యాదయ్య, తిరందాసు బిక్షమయ్య,తదితరులు పాల్గొన్నారు...

## మరో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కు ప్రమాదం.....



**హైదరాబాద్ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** ఇటీవల కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాద సంఘటన మరువకముందే మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు శనివారం నాడు ప్రమాదం సంభవించింది. హైదరాబాదులోని పెద్ద అంబర్పేట్ వద్ద గల ఓఆర్ఆర్ నుండి కిందకు బోల్తాపడిన న్యూగో ఎలక్ట్రికల్ బస్సు. బస్సులో 20 మందికి పైగా ప్రయాణికులు, పలువురికి గాయాలు, హాస్పిటల్కు తరలింపు. మియాపూర్ నుండి గుంటూరు కు వెళ్తున్న న్యూగో ఎలక్ట్రికల్ బస్సుకు ప్రమాదం......

## బెల్లంపల్లి నంబర్ 2 గ్రౌండ్ లో నేడే మెగా జాబ్ మేళా

యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో%శీ%డి:ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి అక్టోబర్ 25(అఖండ భూమి న్యూస్):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో,ఎన్ఈఈఎస్ సహకారంతో నేడు బెల్లంపల్లిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొనాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మందమర్రి ఏరియా జిఎం రాధకృష్ణ,సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ...బెల్లంపల్లి నియోజకవర్గ యువతీ,యువకులకు జాబ్ మేళా అనేది గొప్ప సదావకాశం అన్నారు.ఈ జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా ఇప్పటికే సుమారుగా 5039 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అయన తెలిపారు.ఈరోజు మరో 4000 మంది రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. బెల్లంపల్లిలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రీడల పట్ల మొగ్గు చూపాలన్నారు.వెనుకబడిన ప్రాంతమైన బెల్లంపల్లి నుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు ముందుకు వచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందాలని వారు కోరారు.కార్యక్రమంలో తాను కూడా స్వయంగా పాల్గొంటారని ఎమ్మెల్యే వినోద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

## కప్పల వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ ఒక వ్యక్తి అరెస్ట్





**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో అక్రమ ఉప్కే రవాణాకు చెక్కుపెట్టిన భీంగల్ ఎస్ ఐ కే సందీప్ వివరాలకు వెళ్తే భీంగల్ ఎస్సై కే సందీప్ వెల్లడించిన వివరాలు ఇసుక రవాణా అవుతుందని సమాచారం మేరకు శు క్రవారం ఉదయం భీంగల్ మండలం కప్పల వాగు ప్రాంతంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ ద్వారా రవాణా చేస్తున్న వ్యక్తిని భీంగల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు భీంగల్ పోలీసులు తెలిపారు. భీంగల్ ఎస్ఐ నాయకత్వంలో పోలీసులు దాడి చేసి ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక లేదా మొరాన్ని రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భీంగల్ ఎస్ఐ హెచ్చరించారు. భీంగల్ పరిధిలో ఇలాంటి అక్రమ రవాణా కొనసాగితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. బెజ్జోరా బడా భీమ్గల్ భీంగల్ వాగుల్ నుంచి అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని భీంగల్ ఎస్సై ఇసుక మాఫియాకు హెచ్చరించారు ఈ దాడుల్లో ఎస్సై తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ పరికరాల దరఖాస్తుల స్వీకరణ: ఏఏ డీ ఏ రమాదేవి



**అందోల్ మండల్ ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** జోగిపెట్ : రైతులకు సబ్సి డీపై వ్యవసాయ పరికరాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏ డీ ఏ రమాదేవీ గారు తెలుపడం జరిగింది. ఈ పరికరాలు అవసర మైన రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకో వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై పరికరాలు అందిస్తామన్నారు. బ్యాటరీ స్ప్రే యర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫెర్టిలేజర్ డ్రిల్లు, కేజీవీల్, పవర్ వీడర్లు, బ్రష్ కట్లు, పవర్ టిల్లర్లు, పరికరాలు అందు బాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తు ఫారం, ఆధార్కార్డు, పట్టాదారు పుస్తకం, ట్రాక్టర్ పరికరాలకు ఆర్సీ జిరాక్సు,రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు, సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరిగా జతపరిచి ఆందోల్, చౌటకూర్,పుల్కల్,హత్నూర మండలాలకు కి సంబంధిచిన క్లస్టర్ ఏఈఓ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఏ డీ ఏ రమాదేవి మండల వ్యవసాయ అధికారి శ్రీ హరి తెలుపడం జరిగింది.

# భీంగల్ పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం చేపట్టిన భీంగల్ పోలీస్ శాఖ






**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో శనివారం నాడు భీమ్గల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భీంగల్లో పోలీసుల బైక్ ర్యాలీ ప్రజల్లో చైతన్యం కల్పించిన భద్రతా బృందం భీంగల్ ఎస్ ఐ కే సందీప్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ లో పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు భీమ్ గల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 100 బైక్లతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరిగి ప్రజల్లో పోలీసుల సేవా తత్వం, బాధ్యతలను చాటిచెప్పే విధంగా ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ %ఎ% సందీప్ మాట్లాడుతూ, జనాల్లో పోలీసులపై నమ్మకం పెంపొందించడంతో పాటు, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ మేమున్నామనే సందేశాన్ని ఇవ్వడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం" అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి వీరత్వం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ర్యాలీ ప్రారంభానికి ముందు పోలీసు అధికారులు అమరవీరుల చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ భీమ్ గల్ బస్టాండ్, అంబేద్కర్ చౌక్, ప్రధాన వీధుల గుండా తిరిగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. పోలీసు సిబ్బందిలో ఉత్సాహం, క్రమశిక్షణ, సేవా భావం స్పష్టంగా కనిపించిందని స్థానికులు ప్రశంసించారు. పోలీస్ శాఖ ప్రజల కోసం 24 గంటలు ప్రజల సేవలో ఉంటుందని ప్రజలు పోలీసు సేవల్ని గుర్తించాలని భీమ్గల్ ఎస్సై కే సందీప్ ప్రజలకు కోరారు మేము మీ సేవలో ఎల్లప్పుడూ ఉంటామని ప్రజలు పోలీసు సేవల్ని గుర్తించాలని కే సందీప్ చేపడం జరిగింది . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ యువకులు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నవంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు....





**భువనగిరి అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జడ్జీవన్ రామ్ భవనంలో జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అందరూ సిజెఐపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సిజెఐ గవాయ్ ఫోటో మాస్కు ధరించి, ప్లకార్డులతో ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ తరలిరావాలని కోరారు. సనాతన ధర్మం పేరిట ఒక మతోన్మాద ఉగ్రవాది అవమానకర రీతిలో సీజేఐపై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని అన్నారు. సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టేందుకు భారత సమాజం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. భువనగిరి జిల్లాలోని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున హైదరాబాద్కు తరలి రావాలని కోరారు. జిల్లా నుండి మూడువేల గవాయ్ ఫోటో మాస్కులు ధరించి, 3 నిరసన ప్లే కార్డులతో హైదరాబాద్కు తరలి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షత వహించగా జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, నాయకులు బండారి శివశంకర్ మాదిగ, సోలిపేట రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, కందుల నరసింహారావు మాదిగ, పుల్లూరి రవి మాదిగ, గట్టు రాములు మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, బాలెమ్ల నరేష్ మాదిగ, నరేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## గౌరారం గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి భూమిపూజ ఎమ్మెల్యే మదన్ మోహన్ ...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఎగాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించబోయే అంగన్వాడీ భవనం నిర్మాణ పనుల ను శనివారం భూమి పూజ కార్యక్రమం నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల శ్రేయస్సు కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సౌకర్యాలతో ఈ భవనం నిర్మాణం పూర్తయ్యాక గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పోథాంగల్ కళాన్ గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ ... గాంధారి మండలంలోని పోథాంగల్ కళాన్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ పై సమీక్ష

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ పై సమీక్ష




స్పెషల్ డ్రైవ్ ద్వారా ఈ రోజు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారో అని తహసిల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులను ను ఆరా తీసిన కలెక్టర్ రాహుల్ రాజ్ స్పెషల్ డ్రైవ్ ద్వారా రెవెన్యూ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్.రాజ్ అధికారను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శనివారం ఆర్డీవోలు, అదనపు కలెక్టర్ నగేష్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అక్టోబర్ 22 నుంచి స్పెషల్ డ్రైవ్ ద్వారా చేపట్టిన రెవెన్యూ సమస్యల్ని ఈరోజు వరకు ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. మండలాలు, రెవిన్యూ డివిజన్ వారిగా రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిని, పరిష్కరించే విధానాన్నీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో 1000 దరఖాస్తులను యెట్టి పరిస్తితులలో ఐనా తప్పక పరిస్కరించాలని పునరుద్ఘాటించారు. రెవెన్యూ సమస్యల్ని త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, ఆర్డీవోలు, తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం మహిళా కాంగ్రెస్ ప్రచారం







**హైదరాబాద్ అక్టోబర్ 25. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపును కోరుతూ శనివారం నాడు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి జాలపు వనజ రామ్ రెడ్డి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## భీంగల్ రెవెన్యూ కార్యాలయంలో శనివారం నాడు ఇసుక వేలం పాట పెట్టిన తాసిల్దార్



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో గత మూడు రోజుల క్రితం అక్రమ ఇసుక డంపు చేశారని తహసిల్దార్ కి సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి అక్రమంగా నిల్వచేసిన ఇసుకని సీజ్ చేయడం జరిగిందని సుమారు 20 ట్రాక్టర్ల ఉండొచ్చు అని సమాచారం ఇవ్వడం జరిగింది . భీమ్గల్ తాసిల్దార్ వెల్లడించిన వివరాలు ఆర్ డి ఓ ఆదేశాల మేరకు సీజ్ చేసిన ఇసుకని వేలం పెట్టడం జరిగిందని ఈ వేలం పాటలో ప్రజలు ఎక్కువ సంఖ్యలు జనాలు రాకపోవడం ఆరుగురు మాత్రమే వేలం పాటలో పాల్గొన్నారు 20 ట్రిపుల ఇసుకకు ప్రభుత్వ ఖజానాకు 18,500 యొక్క వేలం పాట ద్వారా వచ్చేయని భీంగల్ తహసిల్దార్ వెల్లడించారు బడా భీమ్ గారికి నగేష్ అని వ్యక్తి ఈ వేలం పాటలో పాలుపంచుకొని తీసుకోవడం జరిగింది రెవెన్యూ కార్యాలయంలో 12 గంటలకు వేలం పాట 12:30 కు ముగిసిందని వెల్లడించారు ఈ వేలం పాటలో సిబ్బంది నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ గుప్తా చిరస్మరణీయుడు

వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా వర్ధంతి సందర్భంగా శనివారం వాసవియన్ 210 డిస్ట్రిక్ట్ పోగ్రామ్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ ఆఫీసర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేటలో వారికార్యాలయంలో గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుడిగా స్వతంత్ర ఉద్యమంలో గుప్తా భారతదేశానికి అనేక సేవలు అందించారని అదేవిధంగా వాసవి క్లబ్ స్థాపించి వాసవి క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాలకు కేసి గుప్తా స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## తుపాను కారణంగా అప్రమత్తంగా ఉండాలన్న తాసిల్దార్ ఏ వేణుగోపాల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో తుఫాను గురించి శనివారం మండల అధికారులు ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులతో ముందస్తు జాగ్రత్తలు గా తెలియజేయ నిమిత్తం నాతవరం మండల తాసిల్దార్ ఏ వేణుగోపాల్ మరియు నాతవరం మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షం వలన నోయలు గడ్డలు ఎక్కువగా ప్రవహించడం వలన ప్రభావం వాటిలుతుందని ఉద్దేశంతో గేదెలను మేకలను ఏటిగట్టులపై ఉంచరాదని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థాయిలో వీఆర్ఏలను నియమించమని వారి సూచన మేరకు గ్రామంలోనే ఉండాలని వారు తెలిపారు

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి .



**జి.మాడుగుల అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నాగులచవితి వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే పాముకు ప్రసాదం పెట్టడం కోసం గ్రామ సమీపంలో పుట్టలను వెతికారు. భక్తులు పుట్ట కు పాలు గుడ్లు సమర్పించారు.

# న్యాయవాదుల హక్కులు హరించే కుట్రపై

# “ ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) వాజ్యం దాఖలు చేసింది

ఎమ్. వి రాజారామ్ , అధ్యక్షులు , మేడా శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి ,



**అమరావతి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సామాన్యులు పోటీచేయకుండా ఖరీదైన ఎన్నికలుగా మార్చే కుట్రను ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అధ్యక్షులు ఎమ్ వి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సంయుక్తంగా ఎదుర్కొంటున్నారు .. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీచేయాలనుకునే అభ్యర్థి రుసుమును 1,25,000/- కు పెంచేసారు . పైగా నాన్ రిటర్నుబుల్ ఎమౌంట్ గా మార్చేశారు . ఒక కార్పొరేట్ వ్యాపార లాభదాయక పరిశ్రమగా బార్ కౌన్సిల్ ఎన్నికలను కలుషితం చేయటం బాదాకారం . ఈ కుట్ర చర్య న్యాయవాదుల భద్రత, సంక్షేమం , భవిష్యత్ పై కాల కూట విషం చిమ్మటం వంటిది . అభ్యర్థి రుసుమును 2000/- లకు కుదించమని , అమాంతం పెంచిన 1, 25 ,000/- రుసుమును రద్దు చేయమని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది ఎమ్. వి రాజారామ్ , న్యాయవాది మేడా శ్రీనివాస్ ఏపి హై కోర్టులో వాజ్యం దాఖలు చేసారు . ఈ వాజ్యంలో శ్రీ ఎమ్. వి రాజారామ్ ప్రత్యేక వాదనలు వినిపించునున్నారు . రోజుల వ్యవది లోనే వాజ్యం విచారణకు వస్తుంది . అంత పెద్ద మొత్తంలో లక్షల్లో పెట్టుబడి పెట్టి పోటి చేయదలిచిన అభ్యర్థి న్యాయవాదుల సమస్యలకు అండగా నిలిచి వారికి న్యాయం చేయగలరా ! పెట్టిన పెట్టుబడికి అవినీతి చర్యలకు మార్గం చేసుకుంటారా ! అనే ఘటనపై విజ్ఞులైన సహచర న్యాయవాదులు ఆలోచించి “ ఆలా “ పోరాటానికి అండగా నిలవాలని వారు కోరారు. అడ్వకేట్స్ భద్రత, సంక్షేమం, భవిష్యత్ ప్రధాన లక్ష్యంగా “ఆలా” పని చేస్తుందని , అడ్వకేట్స్ కు సమస్యలు, వారికి అవసరమయ్యే చట్ట పరమైన సహాయ సహకారలు , కొన్ని ఇతర ముఖ్య సమస్యలపై త్వరలో ఆలా అధ్యక్షులు రాజారామ్ గారి సారద్యం ఒక ముఖ్య సమావేశం నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని , న్యాయవాదులు మా ప్రయత్నానికి వెన్ను దన్నుగా నిలిచి న్యాయవాదుల భద్రతకు, సంక్షేమానికి సహకరించగలరని కోరుచున్నాము. త్వరలో జరగబోయే భార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోబాలకు తలోగ్గవద్దని విజ్నులైన న్యాయవాదులను కోరుచున్నాము. ఇప్పటికే న్యాయవాదులకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానంలో ఆలా అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది ఎమ్. వి రాజారామ్ ప్రత్యేక వాజ్యాన్ని దాఖలు చేసి ఉద్యమ పాదయాత్ర పోరాట బాటకు న్యాయస్థానం ద్వారా అనుకూలమైన ఆదేశాలు సాధించటం కూడా న్యాయవాదుల విజయంగా భావించాలి . ఖచ్చితంగా ఆలా కృషితో రాజారామ్ న్యాయవాదుల భద్రతకు అవసరమయ్యే ప్రత్యేక భద్రతా చట్టం సాధిస్తారని ఈ సందర్బంగా ధీమా వ్యక్తం చేసారు. న్యాయవాదులకు ఎదురయ్యే సమస్యలు అక్రమ కేసులు పట్ల ఆలా అండగా నిలుస్తుందని , బాధిత న్యాయవాదికి అంతిమ న్యాయం జరిగే వరకు ఆలా నిలుస్తుందని ఈ సందర్బంగా వారు భరోసా ఇచ్చారు . బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటి చేయుటకు బారిగా లక్షల్లో పెంచిన అభ్యర్థుల ఫీజు రుసుమును తక్షణమే రద్దు చేసి సామాన్యులు సైతం పోటి చేయుటకు వీలుగా 2000/- రుసుమును నిర్ణయించే దిశగా చర్యలు అమలు చేయాలి . రాజారామ్ గారి కృషితో మెరుగైన మంచి సంస్కరణలతో ఆదేశాలు న్యాయస్థానం నుండి విలువడతాయని వారు ఆశాబావం వ్యక్త పరిచారు ఎమ్. వి. రాజారామ్ , అధ్యక్షులు మేడా శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర పాయర్స్ అసోసియేషన్ (ఆలా)

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం

మంత్రి కందుల...

ఎమ్మెల్యే గోరంట్ల...





**రాజమహేంద్రవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.205 లక్షల వ్యయంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేయించిన బుర్రిలంక కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక నర్సరీ రైతులకు, ఎస్సీ సొసైటీ భూములు గల రైతులకు ఈ రోడ్డు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపిన మంత్రి దుర్గేష్ స్థానిక శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు పర్యాటక శాఖ సహకారం, నాటి కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ రోడ్డును నిర్మించగలిగామన్న మంత్రి దుర్గేష్ విపక్షం నిరాశ, నిస్పృహలో ఉందని, డేటా సెంటర్ విషయంలో అర్థం పర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డ మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమానికి వక్రభాష్యం పలకడం సరైన విధానం కాదని విపక్ష నేతలకు సూచించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి గోదావరి పుష్కరాలు నాటికి కడియంను నో వర్క్ మండలంగా తీర్చిదిద్దుతామని వెల్లడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజల హర్షిస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.205 లక్షల వ్యయంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మరియు మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేయించిన బుర్రిలంక కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంట్ రోడ్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంట్ రోడ్డును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు పర్యాటక శాఖ సహకారం, నాటి కలెక్టర్ పి.ప్రశాంతి ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ రోడ్డును నిర్మించగలిగామన్నారు. ఈ రోడ్డు స్థానిక నర్సరీ రైతులకు, ఎస్సీ సొసైటీ భూములు గల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్, పంచాయితీ రాజ్ నిధులతో లింకు రోడ్లు, గ్రామీణ రోడ్లు నిర్మించుకోవడం నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణం విషయం పట్టించుకోలేదని మంత్రి దుర్గేష్ విమర్శించారు. కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టక పోగా కనీసం రహదారుల మరమ్మతులకు తట్టెడు మట్టి కూడా వేయని దుస్థితిని చూశామన్నారు. నాడు పెద్ద పెద్ద గోతులతో రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని, ఒకానొక దశలో పడవల్లో ప్రయాణం చేసే పరిస్థితి నెలకొన్నదని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో రోడ్లకు పెద్దపీట వేస్తూ ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీరాజ్, ఇతరత్రా నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. తద్వారా అన్ని ప్రాంతాలకు అనుసంధానం పెరుగుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వాధినేత, ఆయన పార్టీకి సంబంధించిన నేతలు నిరాశలో కూరుకుపోయి అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. 12 దేశాలతో కనెక్టివిటీ చేయగలిగిన ప్రపంచ స్థాయి గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తే దాన్ని స్వాగతించాల్సింది పోయి విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఆ డేటా సెంటర్ ద్వారా ఉద్యోగాలు రావని పేర్కొన్న గత ప్రభుత్వ అధినేత ఇప్పుడు తామే ఆ డేటా సెంటర్ ని ఏపీకి తీసుకువచ్చామని ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో చేపడతామన్నారు. రాజమహేంద్రవరం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో రైతాంగానికి న్యాయం చేశామన్నారు. వేసవికాలం నాటికి పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాలు నాటికి కడియం “నో వర్క్” మండలం గా తీర్చిదిద్దుతామన్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ సమీకరించి అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కడియం లో నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కరెంటు కోతలు విధిస్తున్నామంటూ విపక్ష నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, రైతన్నకి 9 గంటల కరెంటు, ఇళ్లకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తూ గడచిన ఐదేళ్ల అరాచక పాలనకు భిన్నంగా కూటమి ప్రభుత్వం పాలిస్తుందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పుల పాలయిందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ఏపీలో అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ నాయకులు ఇసుక, మద్యం, మైనింగ్ లో దోపిడీకి తెర తీసి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. తనపై అపనిందలు వేసిన నాటి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. ఇష్టానుసారం మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నకిలీ మద్యాన్ని ప్రభుత్వానికి అంటగట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమానికి వక్రభాష్యం పలకడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, సర్పంచ్ మారిశెట్టి పద్మ, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాఠంశెట్టి రాంజీ,మండల టిడిపి,జనసేన,బిజెపి పార్టీల అధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమ్మి, బొరుసు సుబ్రమణ్యం, కూటమి నాయకులు గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పంతం గణపతి,మార్గాని ఏడుకొండలు, ఆదిమూలం సాయిబాబా, ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల స్పెషల్ గ్రీవెన్స్ లో కలెక్టర్ గారికి అర్జీలు సమర్పించిన యానాదుల ( గిరిజన)యూత్ ఫెడరేషన్



**చెరుకుపల్లి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా మాజీ కలెక్టర్ జే వెంకట మురళి పి ఫోర్ -బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి మండలంలో 10 యానాదుల కుటుంబాలను దత్తతకు తీసుకొని వారు ఆర్థికంగా మెరుగు అవటం కోసం తూర్పు పాలయానికి చెందిన నలుగురు యానాది యువకులను ఆటోలో ఇప్పించే విధంగా కలెక్టర్ గారు 65000 ఆర్థిక సహాయం చేసి మిగిలిన మొత్తం బ్యాంకు లోన్ ఇప్పించే విధంగా చూస్తాను అని భరోసా కల్పించారు కానీ కలెక్టర్ గారు ట్రాన్స్ఫర్ అవ్వటం వలన అమౌంట్ లబ్ధిదారులకు అందలేదు సమస్యను కొత్త కలెక్టర్ వినోద్ కుమార్ గారికి వివరించగా సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమరగిరి వెంకటప్రసాద్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ ప్రధాన కార్యదర్శి గంధల్లా నరేష్ కోనేటి నరసింహారావు మొదలగు వారు పాల్గొన్నారు

## “ప్రకృతి వ్యవసాయ రభి డ్రై సోయింగ్ పంటల పైన అవగాహన.



**జి.మాడుగుల, అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీత రామరాజు జిల్లా జి. మాడుగుల మండలం ఎం. నిట్టపుట్టు యూనిట్ కొరపల్లి పంచాయితీ పాలకొండ గ్రామసంఘం లో రైతులు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ సామాజిక కార్యకర్త ల అద్వర్యం లో. పాలకొండ విఓ లో రభి డ్రై సోయింగ్ విత్తనాల కిట్స్ యూనిట్ ఇంచార్జి మెడ. ప్రసాద్ సమక్షంలో లో 200 కిట్స్ తయారీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా యూనిట్ ఇంచార్జి మాట్లాడుతూ రభి డ్రై సోయింగ్ (గిరిజన భాష లో పునసి రెండవ పంట )ఖరీప్ వరి పంట కొత్త అయిన వెంటనే బహూళ పంటలు కనీసం 18నుండి 25రకాలు విత్తనాలు వేయడం వల్ల భూమిని పలు పంటలతో కప్పబడి భూమి మరింత సారవంతంగా ఉంటుందని అన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటె వారికే అధిక దిగుబడులు పెరుగు తుందని ప్రకృతి వ్యవసాయ పద్దతిలో భూమిని 365 రోజులు పంటలతో కప్పబడి నాట్లయితే భూమిలో ఉండే సూక్ష్మజీవులు వృద్ధి చెంది రైతులు వేసుకున్నే పంటమొక్కలకు పోషక విలువలు వృద్ధి చెంది పంట మొక్కలకు ఆరోగ్యాంగా ఉండి మంచి దిగుబడి వస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్యమైన పంటలు పండుతుందానీ ఇలాంటివి రైతు తిన్నడం వలన రైతులు కుటుంబలు ఆరోగ్యాంగా ఉంటూ అధిక ఆదాయం కూడా పొందుతూ ఆరోగ్యాకరమైన ఆహార ఉత్పత్తులు ఉత్పత్తి చేయవచ్చునని యూనిట్ ఇంచార్జి మెడ. ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇంచార్జి. మెడ ప్రసాద్. ఐ.సి. ఆర్. పి. ఎస్. లు కొండబాబు. బొంజుబాబు. సురేష్. దిల్లి బాబు. లక్ష్మయ్య. సత్య. మత్యమ్మ. హిందూమతి. కొండమ్మ. వెంకట్ లక్ష్మి. అంగన్వాడి టీచర్స్. రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంనాగుల కట్ట వద్దనాగులచవితి భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్న భక్తులు





**శ్రీశైలం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోనాగులచవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తున్నారు. ఈ కారణంగా కార్తీక శుద్ధ చవితి అయిన ఈ పలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. ఈ రోజు వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నివేదించారు. కాగా మన సంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి. అనిశ్రీశైల దేవస్థానంకార్యనిర్వహణాధికారి,యం శ్రీనివాసరావుతెలిపారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి..

అల్లవరం వైఎస్ఆర్సిపి నాయకులు విస్తృత ప్రచారం.





**అల్లవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం మొగళ్ళమూరు ,గోడిలంక గ్రామాలలో శనివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకం గా కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. రచ్చబండ కార్యక్రమం లో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కొనుకు బాపూజీ, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు,మండల వైఎస్ఆర్సిపి నాయకులు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే వైద్య విద్య అభ్యసించాలనుకునే పేద, బడుగు, బలహీన వర్గాలు తీవ్రం గా నష్టపోతారని ప్రజలకు వివరించారు.అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషారావు,కొనుకు బాపూజీ,జె సి ఎస్ అధ్యక్షులు తిక్క ప్రసాద్ , నాతి శ్రీనివాస్, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి వి వెంకటేష్, సర్పంచ్ రాయుడు విష్ణు,నిమ్మకాయల శేఖర్,కాండ్రేగుల జవహర్,యువజన విభాగం అధ్యక్షులు బల్ల శ్యామ్, మల్లాడి రాధాకృష్ణ,పులుసుగంటి ప్రసాదరావు,కాండ్రేగుల శ్రీను, కుంచె శ్రీకాంత్,బొంతు ఏడుకొండలు,పల్లె జేమ్స్, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు,కుంచె నరేంద్ర,కుంచె చంద్రరావు కాశి శ్రీనివాసరావు, బల్ల నాగరాజు, కాసి మురళి కృష్ణ, బొమ్మి శ్రీనివాసరావు ,శెట్టిబత్తుల ఏడుకొండలు,శెట్టిబత్తుల బాల మురళీకృష్ణ,కాశి శ్రీను,,గంటా శ్రీనివాసరావు,బొంతు నాగరాజు,పచిమాల శ్రీను, వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన వైపాలెం నియోజకవర్గ పాస్టర్ లు



**యర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నూతన బాధ్యతలు చేపట్టిన కే అజయ్ కుమార్ ను శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గం పాస్టర్స్ యూనియన్ పాస్టర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు.ముఖ్యంగా ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో వైపాలెం నియోజకవర్గం పాస్టర్స్ గౌరవ అధ్యక్షులు బరిగల దేవయ్య, అధ్యక్షులు చేదూరి పెద్ద లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ వీరదాసు సామేలు, వైస్ ప్రెసిడెంట్ దర్శనం యోహాను, సెక్రటరీ చేదూరి పాలంకయ్య, ట్రెజరరీ కొర్రపోలు మరియబాబు, ఆర్గనైజర్ సెక్రెటరీ చేదూరి చిన్న యేసు, ఈసీ నె. పల్లె యేసు,యర్రగొండపాలెం మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ మాకం అబ్రహం, సెక్రటరీ కొమ్ము తిమోతి, ముండ్ల అబ్రహం, శాలెం రాజు, దానం, ప్రభు విక్రమ్, కేపీ దానం,దోర్నాల మండలం పాస్టర్స్ ప్రెసిడెంట్ సింగ ఏసన్న, మరియు పుల్లల చెరువు మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ బడిపాటి లక్ష్మయ్య, ఎం. ఎజ్రా, పెద్దారవీడు మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ కటారి సాంసోన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి పండుగ వేడుకలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని నాగుల చవితి పండుగ సందర్భంగా శనివారం కొలుకుల రోడ్డులోని నాగుల కట్ట వద్ద ఉన్న నాగుల పుట్టకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబంతో సహా వచ్చి పొట్టలో కోడిగుడ్లు,పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రసాదాలు వండుకొని భక్తులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం:గూడూరి ఎరిక్షన్ బాబు

ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్పై అవగాహన కార్యక్రమం



**అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, కల్తీ మద్యం ఘటనలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ను తీసుకొచ్చిందన్నారు. ఏ స్థాయిలో వ్యక్తులైనా కల్తీ మద్యాన్ని ప్రోత్సహించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి పెద్దరవీడు గ్రామంలోని మద్యం దుకాణాన్ని సందర్శించి యాప్ గురించి అవగాహన కల్పించారు. లైసెన్సుదారులు సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారా యాప్లో వివరాలు నమోదవుతున్నాయా లేదా అని పరిశీలించారు. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులకు యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించిన గూడూరి ఎరిక్షన్ బాబు .

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 9494060060 ఏర్పాటు

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 26 నుండి 29 వరకు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతార్థం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినట్లు కమిషనర్ రాహుల్ మీనా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరం లేని సందర్భంలో ఇళ్ల బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా చెట్లు పడిపోవడం, ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 9494060060 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నదిలో కార్తీక స్నానాలు చేయడం సురక్షితం కాదని.. నది పొంగిపొర్లడం, ప్రవాహం ఎక్కువగా ఉండటం వంటి ప్రమాదాలు ఉంటాయన్నారు. ఈ పరిస్థితుల్లో నదిలో స్నానాలు చేయడం ప్రమాదకరం కావున భక్తులు సురక్షితమైన ప్రత్యామ్నాయాల కోసం చూడటం మంచిదని సూచించారు.

## సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందుముగిసిన ధ్యాన శిబిరం





**శ్రీశైల అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి హుస్సేన్ భాష అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు మూడు రోజులపాటు నిర్వహించిన ధ్యాన కార్యక్రమాన్ని ఈరోజు ముగించడం జరిగింది.హార్ట్ ఫుల్ వెన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ రిటైర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ వై. కోపి రెడ్డి గారు వివరిస్తూ ప్రతిరోజు30నిమిషాల, పాటు ధ్యానం చేయటం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు 30 నిమిషాల పాటు, ధ్యానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. పద్మ డాక్టర్ కె. రాజన్న, ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి, ఎస్. పూర్ణేశ్వర్ రెడ్డి, టి. ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ వై. కిరణ్ కుమార్, సాహిదా, మీనాక్షి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ భాష తెలిపారు,,,

## రౌతుపాలెం నుండి వంతడా వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలించిన ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలంలోని రౌతుపాలెం నుండి వంతాడ వరకు వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో, పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ శాసన సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ ఈ రహదారిని పరిశీలించారు రహదారి ధ్వంసం కావడంతో, వాహనదారులు మరియు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు వివరిస్తుండగా, ఇద్దరు ప్రజాప్రతినిధులు స్వయంగా రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడి, రహదారి పూర్తిగా పునర్నిర్మాణం చేయడానికి తక్షణ చర్యలు ప్రారంభిస్తామని,ఇప్పటికే ఆ దిశగా చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, “మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు అందించడానికి కృషి చేస్తున్నాం అన్నారు.. రౌతుపాలెం%–%వంతాడ రహదారి పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తుఫాన్ సమయంలో జాగ్రత్తలు అవసరం.



**జి.మాడుగుల. అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల తహసిల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. స్థానిక విలేకరులు ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మూడు రోజులపాటు తుఫాను ప్రభావం ఉండబోతుందని తెలిపారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు. పాడుబడిన భవనాలు, ఇళ్లల్లో ఉండరాదని అన్నారు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని తెలిపారు. గెడ్డలు, వాగులు దాట వద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అన్నారు. తుఫాను ప్రభావంతో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే రెవెన్యూ అధికారులకు లేదా దగ్గరలోని సచివాలయ సిబ్బందికి సమాచారం అందజేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## రాష్ట్ర కాపు జేఏసీకి డాక్టర్ చల్లా లక్ష రూపాయల భారీ విరాళం




**ఆలమూరు, అక్టోబర్ 25(అఖండ భూమి న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు బలిజ జాయింట్ యాక్షన్ కమిటీకి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు లక్ష రూపాయల భారీ విరాళం అందజేశారు. ఇటీవల గుంటూరు జిల్లా కందుకూరి వద్ద జరిగిన సంఘటన నేపథ్యంలో విజయవాడ హోటల్ ఐలాపురం లో జరిగిన కాపు బలిజ సమావేశం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కాపు జేఏసీ అధ్యక్షుడు దాసరి రాము ల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి అండగా నిలవాలని కాపు బలిజ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ పిలుపుకు స్పందించి డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు లక్ష రూపాయలు విరాళం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమక్షంలో అందజేశారు. కాపు బలిజ జెఎసికి నిరంతరం అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు రాష్ట్ర జేఏసీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి ప్రభుత్వం రెండు ఎకరాల పొలాన్ని, 15 లక్షల రూపాయలను పరిహారం ప్రకటించడం చాలా తృప్తికరమని,ఆ ఇచ్చిన రెండు ఎకరాలు నాణ్యమైన పంట భూమి ఇవ్వాలని కోరారు. అలాగే కాపులకి ఏ సమస్య వచ్చినా రాజకీయ పార్టీల కతీతంగా అందరూ ఏకమవ్వాలని డాక్టర్ చల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమంచి స్వాములు, మంచాల సాయి సుధాకర్ నాయుడు, దాసరి రాము, చందు జనార్ధన్, అర్జా రామకృష్ణ, సమతం రాము, తీలపల్లి రాఘవయ్య, రెడ్డి శేఖర్ రాయల్, సివి శివ ప్రసాదరావు, కే సంజీవరావు, చినిమిల్లి వెంకటరాయుడు, మాసాబత్తుల శ్రీను తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ తుఫాన్ నేపథ్యంలో తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ వెల్లడి

**చిలకలూరిపేట అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాలు మరియు తుఫాన్ నేపథ్యంలో చిలకలూరిపేట మండల పరిధిలో ముందస్తు జాగ్రత్తగా పలు చర్యలు చేపట్టడంతో పాటు రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పట్టణం నుంచి వేలూరు గ్రామం వెళ్లే దారిలో ఉన్న చప్టా మునిగిపోయే ప్రమాదం ఉందని ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రవాహం పెరిగిన వెంటనే రాకపోకలు నియంత్రణ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట నుంచి కమ్మవారిపాలెం వెళ్లే మార్గంలో లో లెవెల్ చప్టా ఉన్నట్టు అక్కడ కూడా ఇదే విధంగా చర్యలు చేపట్టినట్టు తహసిల్దార్ తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైతే కంట్రోల్ రూమ్ కు గాని 9849904025 కు ఫోన్ చేసి సహాయకు చర్యలు పొందాలని తహసిల్దార్ తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని సూదావారిపాలెం,19వ వార్డుకు చెందిన సుంకర శ్రీజ కు ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి ఎల్.వో.సి. నీ మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన ఆదుకునే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్.వార్డు అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాషా , తదితరుల పాల్గొన్నారు.



## స్వామిత్వ సర్వేను నెలాఖరులోగా పూర్తి చేయాలి

ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని డిప్యూటీ ఎంపీడీవో కే జి ఏ శ్రీనివాసన్





**చెరుకుపల్లి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని స్వామిత్వ సర్వేను పంచాయతీ సిబ్బంది ఈ నెలాఖరుకు పూర్తిచేయాలని పంచాయతీ సిబ్బందికి ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని సూచించారు. శనివారం మండలంలోని నడింపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి విధిగా సర్వేను పూర్తి చేయాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన సిబ్బందికి తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటిని ,ప్రతి ఖాళీ స్థలాన్ని తప్పనిసరిగా రికార్డులో సరైన కొలతలు ప్రకారం పొందుపరచాలని ఆయన తెలిపారు. సర్వే సమయంలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే తక్షణమే సరిదిద్దుకోవాలని సర్వే అనంతరం లోటుపాట్లు జరిగితే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని ఆయన సిబ్బందికి సూచించారు.

## విద్య, వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం





**క్రిష్ణగిరి అక్టోబర్ 25( అఖండ భూమి న్యూస్)** రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని దూరం చేస్తోందని ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్య వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసిందని ఆరోపించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు తెస్తే కూటమి ప్రభుత్వం ఆ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. పిపిపి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు. 2029 లో వైయస్సార్సీపి మళ్ళీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 28వ తేదీన పత్తికొండలో నిర్వహించే కోటి సంతకాల ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్రిష్ణగిరి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు కోడూరు నరసింహారావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు ఎంపీపీ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జయరామిరెడ్డి, సుభాష్, రామళ్లకోట హుస్సేన్ సాహెబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల్ని గుర్తించి వారి సొంతింటి కల నెరవేర్చండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై) పరిధిలో పట్టణంలో నిర్మిస్తున్న 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడండి.

గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను తుదిగడువులోపు చేపట్టండి

జగనన్న కాలనీలు జనానికి కన్నీళ్లే మిగిల్చాయి

గృహనిర్మాణ శాఖపై మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష



**చిలకలూరిపేట అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న బృహత్తర లక్ష్యం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని, ఇళ్ల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధుల్ని దారిమళ్లించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై)లో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన గృహాలపై శనివారం ఆయన గృహనిర్మాణ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.పీఎం.ఏ.వై పథకంలో భాగంగా అర్బన్ పరిధిలో మంజూరైన 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికీ ఇళ్లు లేని కుటుంబాలు ఎన్ని.. ఇంకా ఎన్నిఇళ్లు అవసరమవుతాయి.. గతంలో ఇళ్లు నిర్మించుకొని నివాసముండని కుటుంబాల వివరాలు సేకరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం పట్టణాల్లో ఇళ్లు కట్టుకునే వారికి రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.80లక్షలు చెల్లిస్తోందన్నారు. పీఎం.ఏ.వై బీ.ఎల్.సీ 2.0 లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహ లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిందని, అర్హుల వివరాల్ని ఈ యాప్ లో నమోదు చేయడం తప్పని సరి అని ప్రత్తిపాటి తెలిపారు. అర్బన్, రూరల్ పరిధిలో ఇళ్లు లేనివారు సచివాలయాల్లోని గృహనిర్మాణ శాఖ ఇంజనీర్ అసిస్టెంట్లను కలిసి తమ వివరా లు అందించాలన్నారు. పూర్తి సమాచారంపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం అర్హులకు కేంద్రపథకంలో ఇళ్లు మంజూరవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీఎం.ఏ.వై కింద ఇళ్లు నిర్మించాలను కునే వారు తమవివరాలను తుదిగడువు నవంబర్ 5 లోపే నమోదుచేసుకోవాలని, అధికారులు, సిబ్బందిని కలిసి పూర్తి వివరాలు అందించాలన్నారు. అలానే గృహనిర్మాణ సిబ్బంది.. సచివాలయ సిబ్బంది అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**జగనన్న కాలనీలతో.. జనాలకు కన్నీళ్లు వైసీపీ నేతలకు మేళ్లు**

వైసీపీ ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన జగనన్న కాలనీల నిర్మాణ పురోగతిపై ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించగా వారు పెదవి విరిచారు. నివాసానికి అనుకూలం కాని ప్రాంతాలను ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేశారని, దాంతో లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదన్నారు. జగనన్న కాలనీల ముసుగులో గత ప్రభుత్వం ప్రజలకు కన్నీళ్లు మిగిల్చిందని, భూముల కొనుగోలు..చదును.. మౌలిక వసతులు కల్పన..ఇళ్ల నిర్మాణం ముసుగులో దాదాపు రూ.2వేల కోట్లవరకు అవినీతి జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసయోగ్యం కాని భూముల్ని అధికధరకు కొని వైసీపీనేతలు భారీస్థాయిలో మేళ్లు పొందారన్నారు. పేదల కనీసఅవసరాలతో వ్యాపారం చేసిన గతపాలకుల అవినీతి వ్యవహారాలను కూటమిప్రభుత్వం తప్పక వెలికితీస్తుందని, ప్రజల సొమ్ము కాజేసినవారిని చట్టపరంగా శిక్షిస్తుందని స్పష్టంచేశారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డిఇ కె. సాంబయ్య, ఏఈలు కె. విజయ్ కుమార్, బి. నరేంద్ర, షేక్ గౌస్ భాషా తదితరులున్నారు.

## రాజమహేంద్రవరంలో ఇటీవల గవర్నమెంట్ హాస్టల్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటనకు వ్యతిరేకంగా సబ్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా






తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి.

**రాజమహేంద్రవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ వారికి వినతిపత్రం ఇచ్చి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు, ఆడపిల్లలు, మహిళలపై జరుగుతున్న అమానుషమైన సంఘటనలు ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో ఎక్కువయ్యాయని వాటిని నిర్మూలించడానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొని అవి మరలా రాష్ట్రంలో జరగకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులపై ఉందని అన్నారు. రాజమహేంద్రవరంలో గవర్నమెంట్ హాస్టల్లో ఉన్న విద్యార్థినిపై జరిగిన సంఘటనలతో తల్లిదండ్రులు విద్యార్థినులను (ఆడపిల్లలను) బయటికి పంపాలంటే జంకుతున్నారని అన్నారు. రాజమహేంద్రవరంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై కఠినాతి కఠినమైన సెక్షన్లను నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి త్వరగా విచారించి వారికి కఠినాతి కఠినమైన శిక్ష విధించాలని అన్నారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ గారిని ఉద్యోగం నుండి తొలగించాలని సూచించారు. మహిళా కళాశాలలు, మహిళా హాస్టల్ లు వంటి వాటి దగ్గర ఇటువంటి సంఘటనలు జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుందని అటువంటి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేటట్టు అధికారులు చూడాలని, అక్కడికి పోలీసు వారిని ప్రతిరోజు పంపించి మానిటరింగ్ చేయమని సూచిస్తూ, లోగడ మహిళా కళాశాలల దగ్గరికి ఉదయం పూట పోలీసు వారిని పంపి మానిటరింగ్ చేసే వారిని అలాగే కళాశాలలు విడిచి పెట్టే సమయానికి కూడా పోలీసు వారిని పంపి మానిటరింగ్ చేసే వారిని, తగిన శాఖల మానిటరింగ్ ఈ మధ్యకాలంలో జరగటం లేదు. మానిటరింగ్ లేనందువలన ఇటువంటి సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉంటుంది కనుక పోలీస్ వారిని పెట్రోలింగ్ నిమిత్తం మహిళా కళాశాలల దగ్గరకు ఉదయం పూట మరియు సాయంత్రం పూట వెళ్లేటట్టు ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మోతా శారద, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, రాజానయానగరం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, పిసిసి జనరల్ సెక్రెటరీ చిన్న మురళీకృష్ణ, కడియం నియోజకవర్గం ఇన్చార్జి కోఆర్డినేటర్ జెటి రామారావు, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, ఆల్ ఇండియా ఎన్.ఎస్.యు.ఐ పట్టాభి, ఎస్సీ కమిటీ బత్తిన చంద్రరావు, దొంతుమల్ల రామ్ కుమార్, దయ్యాల రాజు, అమ్మాజీ, రామలక్ష్మి, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## SFI ఆర్ట్స్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఫీజులు కట్టమని మొదటి సంవత్సరం విద్యార్థుల మీద ఒత్తిడి మానుకోవాలి. - ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్




**రాజమహేంద్రవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఎస్.ఎఫ్.ఐ ఆర్ట్స్ కళాశాల కమిటీ మహాసభ ఈ రోజు స్థానిక %ఖుఖీ% కార్యాలయం నందు జరిగింది. ఈ మహాసభలో ఎస్.ఎఫ్.ఐ ఆర్ట్స్ కళాశాల నూతన కమిటీ 15 మందితో ఏర్పాటు చేయటం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శిలుగా టి. సౌమ్య, వి. చక్రి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై.భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తోందని అలాగే ఆర్ట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కళాశాలలో చేరి నెల కూడా అవ్వకుండానే ఫీజు రీయంబర్స్మెంట్ ముందుగానే కట్టమని విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం దారుణమని ఇది ప్రభుత్వ కళాశాల లేక ప్రైవేట్ కళాశాల అని విమర్శించారు. అయిన ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ విద్యార్థులకు వేయకుండా విద్యార్థులను ఎలా కట్టమని ఒత్తిడి చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఆ పని మానుకోవాలని లేదంటే విద్యార్థులందరిని కలుపుకుని ఆందోళన చేపడతామని అన్నారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలో నూతనంగా టాయిలెట్స్ నిర్మాణం చేసిన అందులో నీరు రావట్లేదని అలాగే కళాశాలలో చాలా మరుగుదొడ్లు కనీసం ఉపయోగాల్లో లేవని అన్ని శుభ్రం చేయించి వాడుకలోకి తీసుకు వచ్చి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం తక్షణమే పెండింగులో ఉన్న 6000 కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు. నూతన ఆర్ట్స్ కళాశాల కమిటీ కి అభినందనలు తెలియజేశారు. ఈ కమిటిలో సురేష్, శివ బాలాజీ సహాయ కార్యదర్శిలుగా కార్తిక్, అఖిల్ ఉపాధ్యక్షులుగా కనక, లహరి, జ్యోతి, నాగచైతన్య, సంతోష్, సుకుర్, గౌతమి, రత్న కుమార్, సాయి, దీపక్, పుష్ప కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలియజేసారు.

## రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాలపై దాడి ముగ్గురు వ్యక్తులు అరెస్టు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంలోని రాజపూడి పంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామ శివారున రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ కి రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునాధరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ముగ్గురు కోడిపందెం రాయుడులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 5200 నగదు,రెండు కోడిపుంజులు మరియు రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరుపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

## మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి





**నాతవరం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాన్ పై శనివారం నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ.వేణుగోపాల్, ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. గ్రామాలలో వర్షాల వల్ల ఏర్పడిన నష్టాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

## వైసీపీ రాష్ట్ర అంగన్వాడీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమార్ పార్టీ లో పనిచేసేవారికే గుర్తింపు

వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరి బాబు





**ప్రత్తిపాడు అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ పార్టీలో కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తించి పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరి బాబు అన్నారు. వైసీపీ రాష్ట్ర అంగన్వాడి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబును మర్యాదపూర్వకంగా కలిశారు గిరి బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పార్టీకి చేసిన సేవలు గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించిందన్నారు

## వై పాలెం అశిర్వాదం గోల్డ్ ఫైనాన్స్ వారి ఘరానా మోసం

**యర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీ చెందిన రాజశేఖర్ అనే యువకుడు వారి కుటుంబ అక్కర కొరకు 12 లక్షల రూపాయల విలువచేసే 107 గ్రాములు బంగారం ప్రైవేటు ఆశీర్వాదం గోల్డ్ ఫైనాన్స బ్యాంకులో తాకట్టు పెట్టారు. ఖాతాదారుడు 4,30,000 డబ్బులు తీసుకున్నారు బ్యాంకు రూల్స్ ప్రకారం సంవత్సరం గడిచే సమయంలో అకౌంటు దారుడికి ఫోన్ ద్వారా గాని వారి ఇంటి అడ్రస్ కి నోటీసు ద్వారా గాని సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వారికి ఉన్నప్పటికీ బ్యాంకు వారు అత్యాశకి పాల్పడి సంవత్సరం గడవకముందే ఆ గోల్డ్ ని వేలం పాట వేశారంటూ అకౌంటు దారుడు బ్యాంకు దగ్గరికి వెళ్లి అడగగా వేలంపాట వేశామని సమాధానం చెప్పడంతో ఖాతాదారుడు ఆవేదన చెంది మాకు సమాచారం ఇవ్వకుండా మీరు ఎలా వేలంపాట వేస్తారని అడిగితే బ్యాంకు వాళ్లు మా ఇష్టం అంటూ నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. దాంతో కత్యంతరం లేక వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ఎస్సై చౌడయ్య కేసు దర్యాప్తు చేశారు.

# వీడిన కిడ్నాప్ మిస్టరీ







**బెల్లంపల్లి అక్టోబర్ 25(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లాలో జరిగిన కిడ్నాప్ ఉదంతం ఎట్టకేలకు పోలీసులు చెందించారు.మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్ ను కిడ్నాప్ చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలిస్తున్నట్లు ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన ఏసీపీ రవికుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీపీ రవికుమార్ ఆధ్వర్యంలో టీమ్ లుగా ఏర్పడి వాహనం కన్నెపల్లి వైపు వెళ్లిందో అదిశగా దర్యాప్తు చేపట్టగా టేకులపల్లి వద్ద డీజిల్ పోయించుకుని ఫోన్ పే చేసిన నెంబర్ ఆధారంగా ఎవరు కిడ్నాప్ చేసారనేది కనుగొన్నామని,అలాగే వాహనం తిరిగి తిరిగి జన్నారం వైపు వస్తున్నట్టుగా సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి వారిని అలర్ట్ చేయడం జరిగిందన్నారు. కిడ్నాప్ కు గురైన శ్రీనివాస్ తో సహా కిడ్నాప్ చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇదంతా గతంలో గోమాస శ్రీనివాస్,అల్లం శ్రీను,ఇప్ప భూమయ్య అను ముగ్గురు వ్యక్తులు తాండూర్ అచ్చలాపూర్ గ్రామంలో 42 ఏకరాల భూమి ఉన్నదని నకిలీ పత్రాలు సృష్టించి పులిమడుగు కు చెందిన బండి సాగర్ అనే వ్యక్తి వద్ద నుండి రూ80,00,000/-,బయానాగా తీసుకున్నారన్నారు.లేని భూమికి పత్రాలు సృష్టించి అమ్మేసి మోసం చేసిన గోమాస శ్రీనివాస్ పై కేసు నమోదు చేస్తామని అన్నారు.భూమి కొనుగోలు దారులు కొనే ముందు అసలు భూమి తనదేనా కాదా అనే విషయాన్నీ తహసీల్దార్ కార్యాలయంలో వాకబు చేయాలనీ భూమి పక్క వారిని అడిగి మరి కొనాలని అయన అన్నారు.ఒక పెన్ కొంటేనే రాస్తుందా లేదా అని పరిశీలించి కొనే వారు లక్షలు పెట్టి భూమి కొనుగోలు చేసే ముందు ఆలోచన చేయాలనీ అన్నారు...

# వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రి నిండా డెంగ్యూ విషజ్వరాలు..!












## అపరిశుభ్రతతో మండల ప్రజలు అల్లాడుతున్నారు

**వెల్దుర్తి, అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలంలో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రజల ప్రాణాలు తీస్తున్న స్థాయికి పెరిగిపోయాయి. మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి బెడ్డు మీదా జ్వరాలతో బాధపడుతున్న రోగులు కనిపిస్తున్నారు. గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు ఆసుపత్రిలో అడుగుపెడితే పడక దొరకని పరిస్థితి నెలకొంది. మండలంలోని 1. హర్షిత్ (6)లు సంవత్సరాలు బోయినపల్లి, 2. అభిరామ్ (9)లు అల్లు గుండు, 3. అఖిల్ (11)లు అలుగుండు, 4. నరేష్ (32)లు వెల్దుర్తి, 5. సుకుర్ భాష (50)లు వెల్దుర్తి, 6. విద్యా శృతి(16)లు వెల్దుర్తి. అల్లు గుండు గ్రామంలో ఎక్కువ డెంగ్యూ జ్వరాలు రావడం విశేషం.

**గ్రామాల్లో అపరిశుభ్రతే జ్వరాలకు కారణమా..?**

**ఈ సందర్భంగా అయా గ్రామాల ప్రజల మాటల్లో ....**

పంచాయతీల్లో చెత్త గుట్టలు, మూసుకుపోయిన మురుగుకాలువలు, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం ప్రధాన కారణమని వినిపిస్తోంది. గ్రీన్ అంబాసిడర్లను నియమించినా వారికి జీతభత్యాలు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పంచాయతీ కార్యదర్శులు**

**సర్పంచుల నిర్లక్ష్యం..!**

ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తమ కర్తవ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆవేదన. గ్రామాల పరిశుభ్రతపై పర్యవేక్షణ లేకపోవడంతో డెంగ్యూ, మలేరియా కేసులు విపరీతంగా పెరిగిపోయాయి.

**మండల అధికారులు ఎందుకు మౌనంగా..?**

జ్వరాల వ్యాప్తి గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ, మండల అధికారులు మాత్రం మౌనం వీడడంలేదు. ఎటువంటి శానిటేషన్ డ్రైవులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, లేదా అవగాహన కార్యక్రమాలు జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**జిల్లా అధికారుల దృష్టికి..!**

డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడిన గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాలలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి, పరిశుభ్రతపై కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల ఆకాంక్ష**

"ఎప్పుడూ మా గ్రామంలో ఇంత జ్వరం రాలేదు. ఈసారి పరిస్థితి భయంకరంగా ఉంది" అని ప్రజలు వాపోతున్నారు. పరిశుభ్రతపై పంచాయతీలు, అధికారులు క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజల కోరుతున్నారు.

# అల్లు గుండులో ప్రబలిన డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు





పట్టించుకోని గ్రామ సర్పంచ్...

అపరిశుభ్రంగా దర్శనమిస్తున్న చెత్త కుప్పలు...

పట్టించుకోని గ్రామ కార్యదర్శి..

**అల్లు గుండు (వెల్దుర్తి) అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్) :** మండల పరిధిలోని అల్లు గుండు గ్రామంలో ప్రబలుతున్న డెంగ్యూ జ్వరాలు, మలేరియా విష జ్వరాలతో గ్రామీణ ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా నీరు నిలవ ఉన్న మురికి కాలువలు, చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. గ్రామ సర్పంచ్ గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామానికి చెందిన గజ్జి ఎల్లయ్య, గజ్జి అనితల కుటుంబంలో ఇద్దరు కుమారులైనటువంటి అఖిల్ అభిరాములకు డెంగ్యూ జ్వరాలతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గత వారం రోజుల క్రిందట నాలుగు నుండి ఐదుగురు వరకు డెలివరీ కేసులు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గ్రామంలో చెత్తకుప్పలు నీటి నిల్వలు ఎక్కువగా ఉండడంతో డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వైరల్ ఫీవర్లు గ్రామంలో విషం చింపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో మొరిగే కాలువలు చెత్తకుప్పలు తొలగించకుండా అలాగే నిల్వ ఉంచడంతో విష జ్వరాలు గ్రామం నిండా ఉన్నాయని ప్రజలు తెలుపుతున్నారు. దీంతోపాటు గ్రామ సర్పంచ్, అధికారులు బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు గ్రామీణ ప్రజలు తెలుపుతున్నారు. గ్రీన్ అంబాసిడర్లకు జీతభత్యంలో ఇవ్వకుండా మధ్యలోనే ఆపడంతో గ్రామంలో ఎక్కడ వేసిన చెత్తకుప్పలో అక్కడే ఉన్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. సంబంధిత మండల అధికారులు ప్రత్యేకమైన చర్యలు తీసుకొని గ్రామంలో అపరిశుభ్రత లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించి గ్రీన్ అంబాసిడర్లకు జీతభత్యాలు ఇవ్వాలని కోరుతున్నారు.



## పౌరసత్వానికి ప్రవాస అమెరికన్ల గుడ్‌బై

ఉద్యోగ, వ్యాపార, ఇతర అవసరాల కోసం వివిధ దేశాల్లో నివసిస్తున్న అమెరికన్లలో తమ దేశ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. అమెరికా పౌరసత్వం అనేది చాలా మందికి కల. అలాంటి పౌరసత్వాన్ని వీరు వదులుకుంటున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. 2024లో అమెరికా పౌరసత్వం వదులుకునే ఉద్దేశం ఉన్న అమెరికన్ల సంఖ్య 30 శాతం ఉండగా, అది 2025 నాటికి 49 శాతానికి పెరిగిందని ఒక సర్వే వెల్లడించింది. గన్‌కల్చర్ పెరగడం, ఓటింగ్ హక్కులు కోల్పోవడం, క్యాపిటల్ భవనం అల్లర్లు వంటివి తాము పౌరసత్వం వదులుకోవడానికి ప్రధాన కారణాలుగా వారు పేర్కొంటున్నారు. పన్నుల విధానమే తమ నిర్ణయానికి ప్రధాన కారణమని 61 శాతం చెప్పగా, అక్కడి రాజకీయాల తీరే కారణమని 51 శాతం పేర్కొన్నారు. విచారణల సంఖ్య 300 శాతం పెరిగినట్టు కెనడా తెలిపింది.

## భారీ వర్షాల కారణంగా గ్రామంలో నిల్వ ఉన్న నీటిని జెసిబి ద్వారా సైడ్ కాలువలకు మళ్ళించడం అయినది





**చెరుకుపల్లి అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో తుఫాను ప్రభావం కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని అన్నారు. శనివారం మండలంలోని కావూరు గ్రామంలో వర్ష బావ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గ్రామంలో పలుచోట్ల వర్షపు నీరు నిల్వ ఉండడాన్ని గమనించి గ్రామ పంచాయతీ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్ తో జెసిబి ద్వారా తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షంలో తడవకుండా జాగ్రత్త వహించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం దోగేంద్ర వీఆర్వో ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా అమృత కూచిపూడి నృత్య కళా నిలయము, అనంతపురం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి స్తోత్రం, శివాష్టకం, శివతాండవం, మూషికవాహన, నాగేంద్రహారాయ తదితర గీతాలకు తరుణి, గౌతమి, షణ్ముఖ, బ్రాహ్మణి, భావన, ఋత్విక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అని శ్రీశైలం స్థానం కార్య నిర్వహణ అధికారి యం శ్రీనివాసులు తెలిపారు

## ప్రత్తిపాడు లో నూతన ఆర్ సి యం చర్చ్ ప్రతిష్టోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు



**ప్రత్తిపాడు అక్టోబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో పాస్టర్ రెవ.ఫాఎఎ కె. చిన్నప్ప ఆహ్వానం మేరుకు నూతనం గా నిర్మించిన ( ఆర్ సి యం చర్చ్) తిరుకుటుంబ దేవాలయ ప్రతిష్టోత్సవం కార్యక్రమానికి పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ఎంపీటీసీ సింద్రివు భాస్కర్ ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు పోకనాటి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గాలి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు ప్రస్తుతం గాలి కాలుష్యం సమస్యను ఎదుర్కొంటున్నాయి. ప్రజలు గాలి కాలుష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా ఈ కాలుష్యం పెరిగిపోతోంది. దీని బారిన పడి అనేక మందికి వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా గాలి కాలుష్యం కారణంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా గాలి కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. అయితే ప్రజలకు కాలుష్యంలో తిరగడం తప్పడం లేదు. దీని వల్ల అనేక అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. అయితే పలు ఆయర్వేద చిట్కాలను పాటిస్తే గాలి కాలుష్యం బారి నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. దీంతో శ్వాసకోశ వ్యవస్థ సైతం శుభ్రంగా మారుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వేపాకులు, తులసి ఆకులు..**

గాలి కాలుష్యం బారి నుంచి తప్పించుకునేందుకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకు గాను కొన్ని వేపాకులను తీసుకుని నీటిలో వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి స్నానం చేయాలి. అలాగే రోజూ ఉదయం పరగడుపున 3 లేదా 4 వేపాకులను తింటుండాలి. ఇలా చేయడం వల్ల కాలుష్యం బారి నుంచి చర్మం, శిరోజాలను, ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. అలాగే రక్తం శుద్ధి అవుతుంది. రోగాలు తగ్గుతాయి. గాలి కాలుష్యాన్ని తప్పిండంలో తులసి ఆకులు కూడా మనకు మేలు చేస్తాయి. రోజూ 10 నుంచి 15 ఎంఎల్ మోతాదులో తులసి ఆకుల రసాన్ని సేవిస్తుండాలి. దీని వల్ల శ్వాసకోశ వ్యవస్థ శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**పసుపు, నెయ్యి..**

గాలి కాలుష్యం నుంచి బయట పడేలా చేసేందుకు గాను పసుపు కూడా మనకు ఉపయోగపడుతుంది. ఇందుకు గాను అర టీస్పూన్ పసుపును, ఒక టేబుల్ స్పూన్ తేనె లేదా నెయ్యితో కలిపి రోజూ ఉదయం పరగడుపునే తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేయడం వల్ల కాలుష్యం బారి నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఈ సమస్యకు నెయ్యి కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట నిద్రకు ముందు రెండు ముక్కు రంధ్రాల్లోనూ రెండేసి చొప్పున నెయ్యి చుక్కలను మరిగించి వేయాలి. ఇలా రోజూ చేస్తుంటే ముక్కు రంధ్రాలు శుభ్రమవుతాయి. కాలుష్య కారకాలు తొలగిపోతాయి. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. శ్వాసకోశ సమస్యల నుంచి బయట పడవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**పిప్పళ్లు, త్రిఫల చూర్ణం..**

ఊపిరితిత్తులను శుభ్రం చేసి కాలుష్యం బారి నుంచి మనల్ని రక్షించడంలో పిప్పళ్లు కూడా అమోఘంగానే పనిచేస్తాయి. ఇవి మనకు ఆయుర్వేద మందుల దుకాణాల్లో లభిస్తాయి. పిప్పళ్లను వాడడం వల్ల ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. పావు టీస్పూన్ అల్లం రసం, పావు టీస్పూన్ పసుపు, 1/8 వ వంతు పిప్పళ్ల చూర్ణం, ఒక టేబుల్ స్పూన్ తేనెలను ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి వరుసగా 7 రోజుల పాటు నిత్యం తీసుకోవాలి. ఇలా చేస్తుండడం వల్ల ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కాలుష్యం బారి నుంచి తప్పించుకోవచ్చు. అలాగే త్రిఫల చూర్ణం కూడా ఇందుకు మనకు పనిచేస్తుంది. నిత్యం రాత్రి పడుకునే ముందు ఒక టీస్పూన్ త్రిఫల చూర్ణం, ఒక టీస్పూన్ తేనెలను బాగా కలిపి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శ్వాసకోశ వ్యవస్థ శుభ్రపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ ఒక దానిమ్మ పండును తింటున్నా కూడా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. గాలి కాలుష్యం నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకోవడం వల్ల గాలి కాలుష్యం నుంచి తప్పించుకోవచ్చు. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559